ప్రజాశక్తి

శుక్రవారం 11 ఆగస్టు 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

స్టీల్‌ప్లాంట్‌ను అమ్మాలనుకునే

బిజెపిపై పవన్ ఉదాసీనత

- రాష్ట్రంపై ప్రధానికి ఫిర్యాదు చేస్తానంటూ పదేపదే చెప్పిన వైనం
- ఎయుపై తీవ్ర విమర్శలు
- సంక్షేమ పథకాలపైనా వ్యంగ్యాస్త్రాలు
- విశాఖలో ఇల్లు తీసుకుంటానన్న జనసేనాని
- ప్రసంగం ప్రారంభంలోనే జారుకున్న జనం

సభకు హాజరైన వారికి అభివాదం చేస్తున్న పవన్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

జనసేన అధినేత పవన్ కల్యాణ్ విశాఖలో గురువారం ఆరంభించిన వారాహి విజయ యాత్రలో బిజెపిని పల్లెత్తు మాట అనలేదు. రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టినా ఉదాసీనతే ప్రదర్శించారు. జగదాంబ జంక్షన్ వద్ద బహిరంగ సభలో పవన్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలపై ప్రధాని మోడీకి ఫిర్యాదు చేస్తానంటూ పదేపదే చెప్పడం కనిపించింది. స్టీల్‌ప్లాంట్‌ను వంద శాతం అమ్మకానికి పెట్టి.. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని మోడీ పద్ధతిని యావత్ ఉత్తరాంధ్ర, రాష్ట్ర ప్రజలు, కార్మికులు వ్యతిరేకిస్తూ 900 రోజులకుపైగా పోరాడుతున్నా కనీసం తన మద్దతు వారికుందని పవన్ వెల్లడించలేదు. బిజెపిపై పవన్ మాట మాత్రమైనా అన కుండా గంట సేపు తన ప్రసంగాన్ని సాగించారు. సాయంత్రం 7 గంటలకు వారాహి వాహనంపైకి ఎక్కి పవన్ తన ప్రసంగం ప్రారంభించి 8 గంటల వరకూ మాట్లాడారు. 20 ఏళ్ల క్రితం ఇదే జంక్షన్‌లో తన సుస్వాగతం సినిమా కోసం ఒక వాహనంపై తాను చేసిన డ్యాన్సు గురించి ప్రస్తావించారు. ఇప్పుడు రాజకీయ నాయకుని హోదాలో వచ్చానంటూ తన ప్రసంగం ప్రారంభించారు. పవన్ ప్రసంగం ప్రారంభమైన ఐదు నిమిషాల వ్యవధిలోనే సభా ప్రాంగణంలోని వేలాది మంది వెనుదిరిగారు. జగన్ పాలనపై పవన్ సెటైర్లు వేశారు. 'పొద్దున్నే పథకం పేర డబ్బులు పడతాయని, సాయంత్రం అయితే సారాతో పోతాయి' అని వ్యాఖ్యానించారు. దీంతో సభికుల నుంచి చప్పట్లు కురిశాయి. తనకు కేంద్రంలోని మోడీ, అమిత్ షా, ఇతర మంత్రులతో సాన్నిహిత్యం వల్ల ఈ రాష్ట్రం గురించి అన్ని విషయాలూ తెలుస్తున్నాయని, జగన్ పాలనపై కేంద్రం చాలా సీరియస్‌గా ఉందని అన్నారు.

వాలంటీర్లపై పాత పాటే పాడిన పవన్

వాలంటీర్ల వ్యవస్థపై గతంలో చేసిన ఆరోపణలనే మిగతా 2లో..

ఎన్‌టిపిసి వద్ద ఆందోళనకు దిగిన సిఐటియు నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, కార్మికులు

ఎన్‌టిపిసి ప్రమాదంపై సమగ్ర విచారణ

- మృతులకు రూ.కోటి పరిహారం చెల్లించాలి
- సిపిఎం, సిఐటియు జిల్లా కమిటీల డిమాండ్

ప్రజాశక్తి - అనకాపల్లి, పరవాడ

పరవాడలోని సింహాద్రి ఎన్‌టిపిసిలో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఎస్‌కె.ట్రిక్ (32), చాపర్ (26) కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని, గాయపడిన కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరపాలని వారు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. పరిశ్రమలో కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. భద్రత పర్యవేక్షణలో తీవ్రమైన వైఫల్యాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఇటీవల కాలంలో పరిశ్రమల్లో ప్రమాదాలు నిత్యకృత్యమవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇటీవల సాహితీ ఫార్మాలో జరిగిన ప్రమాదం, మిగతా 2లో..

ఎన్‌టిపిసిలో ప్రమాదం

- ఇద్దరు మృతి, ఇద్దరికి గాయాలు

▶ వార్త మెయిన్‌లో..

దువ్వాడ స్టేషన్‌లో స్వర్ణజయంతి ఎక్స్‌ప్రెస్ హాల్ట్

▶ వార్త 4లో..

ఒపిఎస్‌ను పునరుద్ధరించాలి

▶ వార్త 2లో..

తుమ్మపాల సుగర్స్‌ను అమ్మాలని చూస్తే సహించం

▶ వార్త 5లో..

'విద్యుత్ చీకటి ఒప్పందం' దారుణం

- 17న చలో విద్యుత్ సౌధ
- ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఛైర్మన్ సుదర్శన్ రెడ్డి

మాట్లాడుతున్న సుదర్శన్ రెడ్డి, చిత్రంలో బాలకాశి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల ఆశలపై నీళ్లు జల్లుతూ యాజమాన్యంతో పవర్ జెఎసి చేసుకున్న చీకటి ఒప్పందాన్ని ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కమిటీ ఛైర్మన్ పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, కార్మిక వర్గానికి ఏ మాత్రమూ ఆమోదయోగ్యం కాని ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని, దళారీ వ్యవస్థను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. విద్యుత్ ఉద్యోగులకు మెరుగైన పిఆర్‌సి ఇస్తామని చెప్పారన్నారు. ఆ దిశగా చర్యలు చేపట్టకపోగా బుధవారం ప్రభుత్వంతో జరిగిన ఒప్పందంలో కేవలం 8 శాతం ఫిట్‌మెంట్ యాక్ట్ 2018 పిఆర్‌సి ప్రకారం బేసిక్ పే పైన కేవలం 2 శాతం పెంచుతామని చెప్పటం దుర్మార్గమన్నారు. ఈ ఒప్పందానికి పవర్ జెఎసి ఆమోదం మిగతా 2లో..

ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ పున:ప్రారంభం

రూ.2.4 కోట్లతో బేబీ పూల్ సహా వివిధ పనులు

ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని స్విమ్మింగ్ పూల్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బీచ్ రోడ్డులోని జివిఎంసి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను మేయర్ గొలగాని హరి వెంకట కుమారి డిప్యూటీ మేయర్ కె.సతీష్‌తో కలిసి గురువారం పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ 1995లో ప్రారంభమైందని, కరోనా కారణంగా రెండేళ్లపాటు మూతపడిందని తెలిపారు. ఈతగాళ్లతో పాటు శిక్షణార్థులను దృష్టిలో పెట్టుకుని ఏడాది కాలంగా పలు మరమ్మతులు చేపట్టామని వెల్లడించారు. గతానికి భిన్నంగా 15 మంది బాలలకు ఉపయోగపడేలా బేబీ పూల్‌ను కూడా సిద్ధం చేశామన్నారు. యంత్రాలు, నీటి సరఫరా, ఎలివేషన్, టైల్స్, మరుగుదొడ్లు, ఆకర్షణీయమైన ముఖద్వారం ఏర్పాటుకు సుమారు రూ.2.4 కోట్లు ఖర్చయిందని, నగర వాసులు ఈ పూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చల్లా రజని, పెద్దింటి ఉషశ్రీ, జివిఎంసి చీఫ్ ఇంజినీర్ రవికృష్ణంరాజు, నీటి సరఫరా విభాగం ఎస్ఇ వేణుగోపాల్, మెకానికల్ విభాగం ఎస్ఇ కృష్ణారావు, గాజువాక ప్రాంత ఎస్ఇ గోవిందరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధాకర్, జెడ్‌సిలు విజయలక్ష్మి, శివకుమార్ పాల్గొన్నారు.

శిలా ఫలకం వద్ద మేయర్ హరి వెంకట కుమారి, తదితరులు

మొదటి పేజీ తరువాయి..

బిజెపిపై పవన్ ఉదాసీనత

పవన్ పునరుద్ఘాటించారు. జగన్ సంగతి బిజెపి చూసుకుంటుందని అవసరమైతే తనను కేంద్రానికి పిలుస్తారని పదేపదే చెప్పారు. విశాఖలో భూ కబ్జాలు పెరిగిపోయాయని, వాలంటీర్ల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయని, పంచాయతీల నిధులను వాలంటీర్ల జీతాలకు జగన్ మళ్లించేస్తున్నాడని తెలిపారు. ఉత్తరాంధ్రను కాలుష్య పరిశ్రమలకు నిలయంగా మార్చేశాడని విమర్శించారు. వైసిపి ఎంఎల్ఎలంతా రౌడీషీటర్లలా వ్యవహరిస్తున్నారని చెప్పారు. వీటన్నిటిపైనా ప్రధానికి తాను ఫిర్యాదు చేస్తానన్నారు. ఎయు గంజాయి, మందు బాబులకు నిలయంగా మారిపోయిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. విశాఖలో రౌడీషీటర్లు పెరిగిపోయారని, ఒక ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేసేవరకూ విషయం వెళ్లిందంటే శాంతిభద్రతలు ఉన్నాయా ? అన్న సందేహం కలుగుతుందన్నారు. జగన్‌ను వీరప్పన్‌తో పవన్ పోల్చారు. వైజాగ్‌లోనే ఇల్లు తీసుకుంటానని చెప్పారు.

జనసేనలో చేరిన మాజీ మంత్రి పడాల అరుణ

ఎంవిపి.కాలనీ : పవన్ సమక్షంలో గజపతినగరం మాజీ ఎమ్మెల్యే, టిడిపి మాజీ మంత్రి పడాల అరుణ జనసేన పార్టీలో చేరారు. గురువారం మధ్యాహ్నం విశాఖలోని దసపల్లా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో తన అనుచరులతో కలిసి అరుణ జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

పోలీసుల అత్యుత్సాహం

పవన్ వారాహి యాత్ర నేపథ్యంలో విశాఖలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. సభ 5 గంటలకు అయినప్పటికీ ఉదయం 10 గంటల నుంచి జగదాంబ చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ, జగదాంబకు వెళ్లే అన్ని మార్గాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉత్తరాంధ్రలో ప్రధాన ఆసుపత్రి అయిన కెజిహెచ్‌కు వెళ్లే అన్ని మార్గాలనూ పోలీసులు మూసివేశారు దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మీడియా ప్రతినిధులను సైతం పవన్ బస చేసే హోటల్ వద్దకు చేరుకోకుండా అడ్డుకున్నారు.

పర్యటన ఇలా..

గురువారం మధ్యాహ్నం విశాఖకు పవన్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్ట్ నుండి నేరుగా ఆయన బస చేసే దసపల్లా హోటల్‌కు చేరుకొని పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. సాయంత్రం జగదాంబ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. వారాహి యాత్ర ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం తూర్పు, దక్షిణ, ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల్లోనూ, గాజువాక, చోడవరం, పాయకరావుపేట, అనకాపల్లి, యలమంచిలి, పెందుర్తి, భీమిలి నియోజకవర్గాల్లోనూ ఈ నెల 19 వరకూ సాగనుంది. 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పవన్ ఆ రోజున మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి వెళ్తారు.

'విద్యుత్ చీకటి ఒప్పందం' దారుణం

తెలపడం మొత్తం ఉద్యోగ కార్మిక వర్గాన్ని వంచించడమేన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ చీకటి ఒప్పందాన్ని సమీక్షించి కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, 2022 పిఆర్‌సి ప్రకారం వేతనాలు చెల్లించాలని, పీస్ రేటు కార్మికులకు సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని కోరారు. రెగ్యులర్ ఉద్యోగులకు మెరుగైన పిఆర్‌సి ప్రకటించాలని, ఇపిఎఫ్ నుంచి జిపిఎఫ్‌గా మార్చాలని, విద్యుత్ ఉద్యోగులు, జెఎల్ఎం గ్రేడ్ - 2లను సచివాలయ ఉద్యోగులుగా కాకుండా విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. పవర్ జెఎసితో ప్రభుత్వం, యాజమాన్యం చేసిన ఒప్పందాన్ని నిరసిస్తూ ఈ నెల 17న చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని వేలాది మందితో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్ట్రగుల్ కమిటీ నాయకులు ఎం.బాలకాశి, కె.నాగరాజు, వేపాడ సత్యనారాయణ, ఎస్.శ్రీనివాస శేఖర్‌తో పాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పడాల రమణ పాల్గొన్నారు.

ఎన్‌టిపిసి ప్రమాదంపై సమగ్ర విచారణ

గతంలో జరిగిన బ్రాండిక్స్ విషవాయువుల లీకేజుపై వేసిన కమిటీల రిపోర్టులను నేటికీ బహిర్గతపర్చ లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రమాదాలపై దృష్టిసారించి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.

సిఐటియు ఆందోళన

చనిపోయిన కార్మికులకు, తీవ్ర గాయాలపాలైన కార్మికులకు న్యాయం చేయాలంటూ ఎన్‌టిపిసి గేటు వద్ద సిఐటియు ఆధ్వర్యాన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్‌టిపిసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ కేబుల్ ట్రాక్ నాణ్యతను పర్యవేక్షించవలసిన యాజమాన్యం ఆ పని చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు.

'చలో అడ్మిన్' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఉక్కునగరం : కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ ఈ నెల 11న చలో అడ్మిన్ కార్యక్రమం చేపట్టినట్లు ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు వెల్లడించారు. దీనికి సంబంధించి పోస్టర్‌ను ఎల్ఎంఎంఎం పార్కులో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల హక్కులపై దాడికి పూనుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే స్పందించి బోనస్, ఇఎస్ఐలపై ఉన్న సీలింగ్‌ను ఎత్తివేయాలన్నారు. కాంట్రాక్టర్లు నిలిపి వేసిన 2400ను వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు. జి శ్రీనివాసరావు, నమ్మి రమణ, ఉమ్మడి అప్పారావు, సంజీవరెడ్డి, కోన రమణ, వంశీ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వైసిపి పాలనపై బిజెపి నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 14, 15 ఆర్థిక సంఘాల నిధులను గ్రామ పంచాయతీలకు అందజేయకుండా వాటిని వేరే పనులకు మళ్లించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని బిజెపి జాతీయ కార్యదర్శి వై.సత్యరాజ్ కుమార్ విమర్శించారు. కేంద్రం ఇచ్చిన నిధులను పంచాయతీలకు ఇవ్వకుండా మళ్లించడాన్ని నిరసిస్తూ గురువారం బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా కాలేజీకి ఎదురుగా ఉన్న సెంట్రల్ పార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, కార్యదర్శి వాసుపల్లి దానేష్, దక్షిణం ఇన్‌ఛార్జి కొప్పల రామ్ కుమార్, గాజువాక నియోజవర్గ ఇంచార్జ్ కరణంరెడ్డి నర్సింగరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రదర్శనగా కలెక్టరేట్‌కు వెళ్లేందుకు బిజెపి నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదన్నారు. దీంతో పోలీసులకు, బిజెపి నాయకులకు మధ్య కొంతసేపు వాగ్వాదం జరిగింది. అనంతరం పోలీసులు 22 మంది నాయకులను అరెస్టు చేసి టూ టౌన్ స్టేషన్‌కు తరలించారు.

22 మంది అరెస్ట్

చంద్రబాబుపై కేసు నమోదు హేయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి గద్దె దిగే రోజులు దగ్గర పడ్డాయని టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గంలోని వివిధ అనుబంధ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు అన్నారు. చంద్రబాబుపై కేసు నమోదు చేయడాన్ని ఖండిస్తూ గురువారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమానికి వెళ్తున్న చంద్రబాబుకు జన నీరాజనాలు అందుతున్నాయని, యువనేత నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభిస్తోందని, వీటిని చూసి తట్టుకోలేక వైసిపి నేతలు ఫ్లెక్సీలు చింపివేయడం, కవ్వింపు చర్యలకు దిగడం చేస్తున్నారన్నారు. వీటిని గమనించి ప్రజలు తిరగబడే సరికి చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టారని అన్నారు. కార్యక్రమంలో అనుబంధ సంఘాల నాయకులు తమ్మిన విజయ్ కుమార్, బుడుమురు గోవిందు, ఉరుకూటి డేవిడ్, నక్కల లక్ష్మణరావు, మొల్లేటి కుమార్ స్వామి, షేక్ రామ్‌తుల్లా, రాజమండ్రి నారాయణ, అనసూయ, మధు పాల్గొన్నారు.

ఎపిలో ప్రజాస్వామ్యం ఉందా ?

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా ? అని టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ ప్రశ్నించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు జెడ్ ప్లస్ కేటగిరీలో కేంద్ర బలగాలతో రక్షణ ఉన్నప్పటికీ ఆయన ప్రాణానికి హాని తలపెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా ? అనే ప్రశ్న తలెత్తుతోందని తెలిపారు. హిట్లర్ కన్నా ఎక్కువగా జగన్మోహన్ రెడ్డి వేధిస్తున్నాడని అన్నారు. జగన్ పర్యటనకు వస్తే ప్రతిపక్ష పార్టీల నాయకులను ఇంటి వద్ద అరెస్టు చేసి భయపెడుతున్నారని, అదే పద్ధతి చంద్రబాబునాయుడు వచ్చినప్పుడు ఎందుకు అవలంబించడం లేదని ప్రశ్నించారు.

ఒపిఎస్‌ను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రైల్వేలో నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక కాంగ్రెస్ యూనియన్ డివిజనల్ కో-ఆర్డినేటర్ టివి.మౌళీశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం డిఆర్ఎమ్ కార్యాలయం వద్ద యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎకోర్టీ మీదుగా క్రూ వర్కింగ్ సిస్టం ప్రకారం ఎంజికె చెల్లించాలన్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే ఆసుపత్రి పేషెంట్లను యుఎమ్ఐడి కార్డు ఆధారంగా రిఫరల్ ఆసుపత్రులకు తరలించాలన్నారు. పెట్రోలింగ్ బీట్‌ను 22 కిలోమీటర్ల నుంచి 16 కిలోమీటర్లకు తగ్గించాలన్నారు.

రైల్వే భద్రతపై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాల్తేరు రైల్వే డివిజన్ ప్రయాణికుల భద్రతపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. ఈ క్రమంలో సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ మోహ్నిష్ బ్రహ్మ నేతృత్వంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. సున్నా ప్రమాదాల స్థితిని సాధించే దిశగా అధికారులు కృషి చేస్తున్నారు.

నేటి నుంచి మలబార్-2023

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఇండియన్ నేవీ, యుఎస్ నావికాదళాల మధ్య ద్వైపాక్షిక విన్యాసాలు మలబార్ - 2023 పేరిట శుక్రవారం నుంచి జరుగనున్నాయి. ఈ క్రమంలో భారత నావికా దళం నుంచి యుద్ధనౌకలు ఐఎన్ఎస్ సహ్యాద్రి, ఐఎన్ఎస్ కొల్‌కతాతో పాటు యుఎస్ నేవీ, జపాన్ మారిటైమ్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్, రాయల్ ఆస్ట్రేలియన్ నేవీ నౌకలు, విమానాలు విన్యాసాలకు సిద్ధమయ్యాయి.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT GAJAPATHINAGARAM
I.A.No.229/2023 in O.S.No. 2/2020

BETWEEN:
Sri Y. Babu Rao. ....Plaintiff.
AND:
The State of A.P., rep. by the Principal Secretary, A.R.M.S.P.F., Amaravathi and others. .....Defendants.
To:
Addresses of the 4th Respondent:
Akshaya Gold Farms and Villas India Limited, Rep. by its Managing Director, Sri Bhogi Subrahmanyam, S/o late Seetharama Swamy, Door No.49-36-14, NGO's Colony, Akkayyapalem, Visakhapatnam.

Take notice that the above petition filed by the petitioner against the respondents is stands posted to **04-09-2023 at 10-30 A.M.** before the above Court for your appearance, failing which the matter will be decided in your absence.

P. Seshadri
Advocate for Petitioners
Vizianagaram

IN THE HON'BLE COURT OF THE X ADDL. DISTRICT JUDGE AT: ANAKAPALLI
O.S.16/2022

Between:
Sri R. Venkata Surya Prasad ...Plaintiff
And:
Sri Sabbavarapu Ganga Raju & 6 others ...Defendants

SUMMONS

To,
D-7: Sri Burugupalli Arjun,
S/o. Sri B. Rama Rao, Hindu, aged about 40 years,
R/at Sujatha Nagar,
Pendurthi Mandalam,
Visakhapatnam.

Whereas the above named plaintiff has instituted the above suit against you for specific performance of an agreement of sale dated 15-09-2005 coupled with subsequent Registered Agreement to sell with GPA dated 18-03-2014 vide Doc.No.811/2014 executed by you in respect of the property viz., land of an extent of Ac.2.50 cents or in S.No.249 of Amruthapuram Village, Sabbavaram Mandal, Visakhapatnam District to sell the same to the above named plaintiff. The said suit stands posted to **22-08-2023** in the above named court . You are hereby summoned to appear in a Pleader on **22-08-2023** at **10:30 A.M.,** to answer the same failing which suit will be decided in your absence and disposed of exparte.

(By Order of the Hon'ble Court)
V. CHANDRA SEKHAR
Advocate , Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE X ADDL. DISTRICT JUDGE AT: ANAKAPALLI
I.A. 412/2022 in O.S.16/2022

Between:
Sri R. Venkata Surya Prasad ...Petitioner/Plaintiff
And:
Sri Sabbavarapu Ganga Raju & 6 others ...Respondents/Defendants

NOTICE

To,
R-7: Sri Burugupalli Arjun,
S/o. Sri B. Rama Rao, Hindu, aged about 40 years,
R/at Sujatha Nagar,
Pendurthi Mandalam,
Visakhapatnam.

Whereas the above named petitioner/plaintiff has instituted the above I.A. to restrain you from alienating the property viz., land of an extent of Ac.2.50 cents or In S.No.249 of Amruthapuram Village, Sabbavaram Mandal, Visakha patnam District till the disposal of the above suit. The said I.A. stands posted to **22-08-2023** in the above named court. You are hereby called upon to appear in the above named Court in person or by a Pleader on **22-08-2023** at **10:30 A.M.,** to answer the same failing which the matter will be decided in your absence and disposed of exparte.

(By Order of the Hon'ble Court)
V. CHANDRA SEKHAR
Advocate , Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.948/2021

Between:
Kulukoori Indira Devi ...Plaintiff
And:
Sri Anakapalli Ravi & another ...Defendants

SUMMONS

To,
D-1:Sri Anakapalli Ravi,
/o. Nooka Raju,
R/at. D.No.14-2-1, Kaspa Street,
Nidanam Doddi, Gavarapalem,
Anakapalli-531 002.
D-2: Smt. Anakapalli Mahalakshmi, W/o. Ravi,
R/at. D.No.14-2-1, Kaspa Street,
Nidanam Doddi, Gavarapalem,
Anakapalli-531 002.

Please take notice that the above suit, which is filed by the plaintiff against you for recovery of amount basing on a promissory note and the matter stands posted to **27-09-2023** for your notice and appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said Court at **10:30 A.M.**, on **27-09-2023** failing which the matter will be decided exparte, in your absence.

(By Order of the Hon'ble Court)
P. RAMJI,
M (P) HEMALATHA,
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.297/2021 in O.S.948/2021

Between:
Kulukoori Indira Devi ...Petitioner/Plaintiff
And:
Sri Anakapalli Ravi & another ...Respondents/Defendants

NOTICE

To,
R-1: Sri Anakapalli Ravi,
S/o. Nooka Raju,
R/at. D.No.14-2-1, Kaspa Street,
Nidanam Doddi, Gavarapalem,
Anakapalli-531 002.
R-2: Smt. Anakapalli Mahalakshmi, W/o. Ravi,
R/at. D.No.14-2-1, Kaspa Street,
Nidanam Doddi, Gavarapalem,
Anakapalli-531 002.

Please take notice that the above I.A 297/2021, which is filed by the Petitioner/plaintiff against you for attachment before Judgment to the petition schedule property and the matter stands posted to **27-09-2023** for your notice and appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said Court at **10:30 A.M.**, on **27-09-2023** failing which the matter will be decided exparte, in your absence.

(By Order of the Hon'ble Court)
P. RAMJI,
M (P) HEMALATHA,
Advocates, Visakhapatnam.

శిథిల భవనంలో ఆవాసం!

ఎస్‌సి బాలుర కాలేజీ హాస్టల్

- పెచ్చులూడి పడుతున్న శ్లాబ్ పైకప్పు
- మరమ్మతుకు గురైన మరుగుదొడ్లు
- ఆవరణ మొత్తం అపరిశుభ్రమయం
- అనుక్షణం బిక్కుబిక్కుమంటూ జీవనం
- ఇదీ ఎస్‌సి బాలుర కాలేజీ హాస్టల్ దుస్థితి

శ్లాబ్ పైకప్పు పెచ్చులూడడంతో బయటకు కనిపిస్తున్న చువ్వలు

ప్రజాశక్తి - భీమునిపట్నం : ఉన్నత చదువుల కోసం దూరప్రాంతాల నుంచి వచ్చిన దళిత విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌సి బాలుర హాస్టల్ శిథిలావస్థకు చేరుకుంది. పైకప్పు శ్లాబు పెచ్చులూడి ఎపుడు ఎవరిమీద పడుతుందోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు జీవనం సాగిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ డైట్ సమీపంలో ఉన్న ఈ భవనంలో విద్యార్థులకు పది గదులున్నప్పటికీ, అన్నీ గదుల్లోనూ పైకపువ పెచ్చులూడి ఊచలు కనిపిస్తున్నాయి. వర్షం కురిస్తే నీరు ధారలా కిందికు కారుతోంది. శ్లాబు పైకప్పు, గదుల గోడలన్నీ చెమ్మదేరిపోతాయి. అరకొర వసతుల మధ్య ఎలాగోలా ఉంటున్నా, నిద్రిస్తున్న సమయంలో ఏ పెచ్చులూడి ఎవరిపై పడుతుందోనన్న భయంతో నిద్ర పట్టని పరిస్థితి ఉందని విద్యార్థులు వాపోతున్నారు. ఇక హాస్టల్ వార్డెన్‌కు ప్రత్యేకంగా గది లేని పరిస్థితుల్లో స్టోర్‌రూంలో ఒక మూలన కాలం వెల్లదీస్తుంటారు.

పురాతన భవనం.. మరమ్మతుకు గురైన మరుగుదొడ్లు

ఎస్‌సి బాలుర కాలేజీ హాస్టల్ భవనాన్ని 1979 జనవరి 21న అప్పటి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కెవిఆర్ఎస్ పద్మనాభరాజు ప్రారంభించారు. హాస్టల్‌లో ఆరు మరుగుదొడ్లు ఉంటే, మూడు మూలకు చేరాయి. ఆరు స్నానపు గదుల్లోఒకటి మరమ్మతుకు గురైంది.

ఐదు రోజుల్లో వేరే చోటుకు తరలింపు

శిథిలావస్థకు చేరిన వసతి గృహాన్ని మరో ఐదు రోజుల్లో వేరే చోటుకు తరలిస్తున్నాం. గొల్లలపాలెంలోని అద్దె భవనంలోకి మార్పు చేస్తున్నాం.ఈ మేరకు జిల్లా కలెక్టర్ అనుమతి లభించింది.

బి.సత్యనారాయణ, వార్డెన్

మరమ్మతులకు గురైన మరుగుదొడ్లు

అపరిశుభ్రంగా హాస్టల్ ఆవరణ

హాస్టల్ ఆవరణ అపరిశుభ్రతకు నెలవుగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్‌ను శుభ్ర పరచడానికి ప్రత్యేక పనివారు లేకపోవడంతో, విద్యార్థులే శుభ్రపరచుకోవాల్సిన దుస్థితి.

దూరప్రాంతాల నుంచి విద్యార్థులు

శ్రీకాకుళం, విజయనగరం, పాడేరు, నర్సీపట్నం తదితర దూరప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 70 మంది దళిత విద్యార్థులు ఈ హాస్టల్‌లో ఉంటూ చదువులు సాగిస్తున్నారు. ఇంటర్, డిగ్రీ, బిటెక్, ఫార్మసీ చదువుల కోసం వచ్చిన వారికి ప్రభుత్వపరంగా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దీన్ని నిర్వహిస్తున్నారు.

సురక్షిత భవనానికి తరలించాలి

ఉన్నత చదువుల కోసం అనేక ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఇలా అరకొర సౌకర్యాలు, భయం గొలిపేలా ఉన్న భవనంలో వసతి కల్పించడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమౌతోంది. సిపిఎం నేతల బృందం హాస్టల్‌ను సందర్శించి, ఇక్కడి అసౌకర్యాలపై ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యార్థులను సురక్షితభవనంలోకి తరలించి, పక్కా భవనాన్ని పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

వర్షం కురిస్తే...

వర్షం కురిస్తే హాస్టల్ భవనం పైకప్పు, గదులు చెమ్మదేరి పోతున్నాయి.ఏ క్షణాన పెచ్చులు ఊడుతాయోనన్న భయం నిత్యం వెంటాడుతోంది. నిద్ర పోయేందుకు నానా అవస్థలు పడుతున్నాం.

పి మదన్, బికాం ఫస్ట్ ఇయర్, పాడేరు

శిథిల భవనంలో భయంభయంగా...

శిథిల భవనంలో భయం భయంగా ఇబ్బందులు పడుతూ చదువులు సాగిస్తున్నాం. కొత్త భవనంలోకి మార్చి, ప్రస్తుత భవనాన్ని పునర్నిర్మించాలి. ప్రమాదం జరగకముందే చర్యలు చేపట్టాలి.

వి రాజు, విద్యార్థి, బిఎస్‌సి ఫైనలియర్, పాడేరు

అపరిశుభ్రంగా హాస్టల్ ఆవరణ

పనివారు లేక పోవడంతో హాస్టల్ ఆవరణను మేమే శుభ్రం చేసుకుంటున్నాం. ఆవరణ అంతా చెత్తా చెదారంతో నిండి ఉంది. రాత్రి వేళల్లో దోమలు కాటేస్తున్నాయి. ఇబ్బందులు పడుతున్నాం

కె బాలు, విద్యార్థి, ఎ ఫైనలియర్, నర్సీపట్నం

లక్ష్మీపురం సర్పంచ్ స్థానానికి ఆరు నామినేషన్లు దాఖలు

- పంచాయతీ ఉప ఎన్నికలకు జోరుగా నామినేషన్లు

ప్రజాశక్తి -భీమునిపట్నం :మండలంలోని లక్ష్మీ పురం పంచాయతీ సర్పంచ్ స్థానానికి ఈ నెల 19న జరుగనున్న ఉప ఎన్నికకు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ స్థానానికి ఈ నెల 9న లచ్చు బుగత జగదీశ్వరరావు, లక్ష్మి 10న బోని రమణ, కనకల సత్యనారాయణ, కరుభుక్త అప్పలరాజు, కరుభుక్త చందు నామినేషన్ వేశారు.

ఏకగ్రీవం దిశగా 10వ వార్డు ఎన్నిక

టి నగరపాలెం 10వ వార్డు స్థానం ఏకగ్రీవం కానుంది. ఉప ఎన్నికలో నిర్దేశిత గడువులోగా పూసర్ల రామారావు ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు.దీంతో వార్డు సభ్యునిగా రామారావు ఎన్నిక ఏకగ్రీవమని స్పష్టమవుతోంది. ఈ నెల 19న ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె రాజేష్‌పట్నాయక్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది

పద్మనాభం: మండలంలోని మూడు గ్రామ పంచాయతీలో ఖాళీగా ఉన్న మూడు వార్డు సభ్యుల స్థానాలకు జరగనున్న ఉప ఎన్నికలకు ఏడు నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల అధికారి రఘుపతి తెలిపారు. రెడ్డిపల్లి, బందేపురం పంచాయతీల్లో ఒక్కోవార్డుకు మూడేసి నామినేషన్లు, చిన్నాపురంలో ఒక వార్డుకు ఒక నామినేషన్ దాఖలైందన్నారు.

ఆనందపురం: మండలంలోని మూడు పంచాయతీలలో వార్డ్ మెంబర్ల స్థానానికి గురువారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది వెల్లంకిలో రెండు వార్డులు, కణమాం, పాలవలసలో ఒక్కో వార్డుకు ఎన్నికలను నిర్వహిస్తున్నారు. కణమాం మూడవ వార్డుసభ్యురాలు సాధమ్మ అకాల మరణంతో ఖాళీ అయిన స్థానంలో ఏరుకొండ కష్ణకుమారి నామినేషన్‌ను ఎన్నికల అధికారి అడపా లవరాజుకు అందజేశారు. వైసిపి మండల అధ్యక్షులు బంక సత్యం, పంచాయతీ నాయకులు పినిశెట్టి సింహాచలం నాయుడు, ఎర్ర అప్పలనాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమ్మెద అప్పలసూరి,అప్పలరాజు పాల్గొన్నారు. వెల్లంకిలో వార్డు సభ్యుల నామినేష్లలో బంక సత్యం, కాకర వెంకటరమణ, పిన్నింటి వెంకటరమణ, పడాల రాము పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించిన ప్రముఖులు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్న గురువారం పలువురు ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. అప్పన్న దర్శనానికి వచ్చిన సిబిఐ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ సోద్ దంపతులకు దేవస్థానం ఇఒ వి త్రినాధరావు, అలహాబాద్ హైకోర్టు జడ్జి అనిల్‌కుమార్ శ్రీనివాస్ దంపతులకు ఎఇఒ భ్రమరాంబ స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు చేశారు.

పలుగ్రామాల్లో 'నా భూమి - నా దేశం'

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని బంటుపల్లి కల్లాలు గ్రామపంచాయతీలో రామాలయం దగ్గర సర్పంచ్ కోన పైడిరాజు ఆధ్వర్యంలో నా భూమి - నాదేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, రక్షణ రంగం, కేంద్ర సాయుధ దళాలు, పోలీస్ శాఖల్లో పనిచేసి అమరులైన వారికి, విశ్రాంత యోధులకు వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో త్యాగమూర్తుల పేరిట శిలాఫలకాలు ఏర్పాటు చేసి ఆవిష్కరించి, దీపా అలంకరణ చేశారు. కార్యక్రమంలో సచివాలయకన్వీనర్ కోన శ్రీను, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, విఆర్‌పి శ్రీను, చందక అప్పలరాజు, వాలంటీర్లు లక్ష్మి, కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పద్మనాభం : పొట్నూరు, రెడ్డిపల్లి, శేరిఖండం గ్రామాల్లో గురువారం ఎంపిడిఒ ఎం.విజయకుమార్ ఆధ్వర్యంలో నా భూమి నా దేశం కార్యక్రమం నిర్వహించారు. త్యాగధనుల శిలాఫలకాలను ఏర్పాటుచేసి, జ్యోతి ప్రజ్వలనతో ఆవిష్కరించారు. జాతీయగీతాలను ఆలపించారు. ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పొన్నూరు సర్పంచ్ బేపల భవాని, ఎంపిటిసి టి. దివ్య పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : మండలంలోని చెట్టుపల్లిలో నా భూమి-నాదేశం కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ రమణబాబు ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం, సర్పంచ్ గజాల నాగరత్నం ప్రారంభించారు. ఇఒపిఆర్‌డి బి.సత్యనా రాయణ, నాయకులు ఇన్నం రమణ, దండిన నానాజీ, గజాల సూరిబాబు, మావూరి రాజారావు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ కొండలరావు, ఎపిఒనాని బాబు, విఆర్‌పి జిలాని పాల్గొన్నారు.

ఆనందపురంలో త్యాగధనుల శిలాఫలకం ఆవిష్కరణ

కోటవురట్ల: మండలంలో అన్నవరం, ఎండపల్లి, జల్లూరు, బికేపల్లి, సుంకపూరు గ్రామాలలో నా మట్టి నా దేశం కార్యక్రమం ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. బికే పల్లి గ్రామంలో సర్పంచ్ లింగన్న నాయుడు, ఎంపీటీసీ రాంబాబు పాల్గొన్నారు, ఎండపల్లి గ్రామంలో సర్పంచ్ పావని, అన్నవరం గ్రామంలో వైసీపీ నాయకులు బాబ్జి ఎర్రమనాయుడు, ఇఒపిఆర్‌డి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గొలుగొండ: పాతమల్లంపేట పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో ఎస్ఇబి సిఐ రాజారావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఎస్ఇబి ఎస్ఐ గిరి, సర్పంచ్ ఆదిలక్ష్మి, ఆనంద్ సిబ్బంది పాల్గొన్నారు.చోద్యం గ్రామంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ బొందల రాజుబాబు, వైస్ ఎంపిపి ఆదినారాయణ ఆధ్వర్యంలో, రావణాపల్లిలో పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కొల్లు సత్తిబాబు, స్థానిక సర్పంచ్ కొల్లు నూకరత్నం ఆధ్వర్యంలో జరిగింది. పంచాయతీ కార్యదర్శులు అప్పారావు, రమణ, నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ...

మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నా భూమి, నా దేశం నినాదంతో వనసంరక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.గోపినాథ్,, గీతం బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎస్.కె.ఖాశీబేబి, డాక్టర్ పద్మావతి, హెచ్‌ఎం ఎమ్.రాజాబాబు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్‌వాలంటీర్లు మొక్కలను నాటారు.కార్యక్రమ ప్రాధాన్యతను ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వివరించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసి

ర్యాగింగ్ నిరోధక చట్టంపై అవగాహన

ప్రజాశక్తి- లీగల్ రిపోర్టర్ : జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎంవి.శేషమ్మ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో గురువారం ర్యాగింగ్ నిరోధక చట్టం-1997పై అవగాహన సదస్సు నిర్వహించారు. ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థులకు జైలుశిక్ష, జరిమానా తప్పదని, ర్యాగింగ్‌కు పాల్పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో రెండవ అదనపు చీఫ్ మెజిస్ట్రేట్ కెవిఎల్.హిమబిందు, లో ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, ప్రభుత్వ మానసిక వైద్యశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ప్రభాత్, విశ్రాంత ప్రొఫెసర్ ఎ.పద్మావతి, న్యాయవాదులు కుప్పిలి మురళీధర్, లక్ష్మిరాంబాబు, ధరణి స్వచ్ఛందసంస్థ సెక్రటరీ బి.హరివెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక
ఉద్యోగ అవకాశాలు

విశాఖపట్నం కేంద్రంలో మార్కెటింగ్ విభాగాల్లో పని చేయుటకు ఉద్యోగాలు ఉన్నాయి.
ఆసక్తిగలవారు మా కార్యాలయానికి వచ్చి సంప్రదించగలరు.

1. గాజువాక డివిజన్ కో-ఆర్డినేటర్ (మార్కెటింగ్)
2. జాబ్‌వర్క్ ఎగ్జిక్యూటివ్ (ప్రింటింగ్ వర్క్)
3. హెల్పర్స్ (ప్రింటింగ్ సెక్షన్)

- మొదటి ఉద్యోగానికి ఇతర పత్రికలలో మార్కెటింగ్‌లో అనుభవం ఉండాలి. టీంని లీడ్ చేసే సామర్థ్యం ఉండాలి
- 2వ ఉద్యోగానికి ప్రింటింగ్ వర్క్ ఆర్డర్లు బుక్ చేసే అనుభవం ఉన్న వారికి పాధాన్యత ఇవ్వబడును.
- 3వ ఉద్యోగానికి 10వ తరగతి/ఐ.టి.ఐ లేదా ప్రింటింగ్ సెక్షన్‌లో అనుభవం ఉన్న వారికి పాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 9490099125, 9490099133

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం : ప్లాట్ నెం.3, 'జి' బ్లాక్, ఇండస్ట్రియల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి
15న నిరాహార దీక్ష

మాట్లాడుతున్న హుస్సేన్

ప్రజాశక్తి -ములగాడ : పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఎపిసిసి పిలుపుమేరకు ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఒకరోజు నిరాహారదీక్ష చేపడుతున్నట్లు పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.హుస్సేన్ తెలిపారు. 15న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టే నిరసనలో పెన్షనర్లంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గురువారం మల్కాపురం సిఐటియు కార్యాలయంలో. ఎం సూర్యారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో హుస్సేన్ మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ అమలులో ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయన్నారు. దీనిపై పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని జయప్రదం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. సమస్య పరిష్కారం, హక్కుల సాధనకు రానున్న రోజుల్లో పెన్షనర్లంతా సమిష్టి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కె.అప్పారావు, సుధాకర్, సత్యన్నారాయణ పెన్షనర్స్ పాల్గొన్నారు

49వ వార్డులో గడపగడపకూ..

సంక్షేమ పథకాల బ్రోచర్ ఇస్తున్న రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 49వార్డు ఎన్‌జిఒస్ కాలనీ-2 బర్మాకాలనీ, నెహ్రూనగర్, అజయ్ కల్లాం నగర్, ప్రగతి నగర్ ప్రాంతాల్లో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర ఛైర్మన్ కె.కె రాజు, స్థానిక కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావుతో కలిసి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ, నిస్వార్థంగా ప్రజా సంక్షేమం కోసం పరితపించే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఐ.రవికుమార్, నూకరాజు, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి, వార్డు నాయకులు చిన్నారావు, చంద్రశేఖర్, ఢిల్లీ రావు, శకుంతల, సబ్బవరపు శ్రీను, మంగ, అచ్యుతవేణి, భూలక్ష్మి, ఎన్.కనక, ఎం.కనక, భవానిశంకర్, పల్లా చైతన్య, ఈశ్వర్‌రావు, అప్పలనాయుడు, సి.హెచ్.శ్రీను, జి.కన్నయ్య, బోగవల్లి గోవింద్, షేక్‌బాబ్జి, ఎం.సునీల్, వెంకటేష్, నేపాల్ శ్రీను, జివిఎంసి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు ఇచ్చేదెన్నడో?

స్థానిక టిడ్కో ఇళ్ళ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ విసురుతున్న రాజబాబు

ప్రజాశక్తి -తగరపువలస : టిడిపి హయాంలో నిర్మాణం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను సత్వరమే లబ్ధిదారులకు ఇవ్వాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రూపాయికే టిడ్కో ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చిన వైసిపి ప్రభుత్వం, టిడిపి పాలనలో నిర్మించిన ఇళ్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గురువారం టిడ్కో ఇళ్ల వద్ద ప్రభుత్వానికి కోరాడ రాజబాబు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, పార్టీ నాయకులు చోడిపల్లి సాయి జయశంకర్, జోగ సన్యాసిరావు, గరే సదానంద, వెంకటేష్ పాల్గొన్నారు

సమస్యలపై ముఠా కార్మికుల ధర్నా

ధర్నా చేస్తున్న ముఠా కార్మికులు

ప్రజాశక్తి -గాజువాక : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ముఠా వర్కర్స్ సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి ఎం.సుబ్బారావు, సిఐటియు జిల్లా నాయకులు ఎం. రాంబాబు మాట్లాడుతూ, ముఠా కార్మికులకు ఇఎస్ఇ, పిఎఫ్ , సదుపాయం కల్పించాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సిఐటియు గాజువాక జోన్ కార్యదర్శి. లోకేష్, ఇ.రమణ, కె.ఆనందు, శ్రీను, ఇ.తాతారావు, పి..దేవుడు, పెదగంట్యాడ జట్టు ఆర్ గోవిందు, యాతపాలెం జట్టు పితాని శ్రీనివాసు, కూర్మన్న పాలెం జట్టు వై నారాయణ, వడ్లపూడి జట్టు బొండా జగన్, పి నరసింహమూర్తి, స్టీల్‌ప్లాంట్ జట్టు దరిమిరెడ్డి అప్పారావు, మడక సతీష్, కొత్త గాజువాక ఆనియన్ జట్టు పి.పోతి నాయుడు, గాజువాక రోడ్డు కళాశాల జట్టు బండారు మహాలక్ష్మి నాయుడు, పి పైడిరాజు, ఫ్రూట్స్ మార్కెట్ ఎస్ ఈశ్వరరావు, కె నాగేష్ పాల్గొన్నారు.

దువ్వాడ స్టేషన్‌లో స్వర్ణజయంతి ఎక్స్‌ప్రెస్ హాల్ట్

ప్రయాణికులను స్వాగతిస్తున్న రైల్వేయూజర్స్, లయన్స్ క్లబ్

ప్రజాశక్తి-ఉక్కునగరం : దువ్వాడ రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల సుదీర్ఘకాల నిరీక్షణ ఫలించింది. స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ కోరిక ఎట్టకేలకు సాకారమైంది. గురువారం స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ దువ్వాడ స్టేషన్‌లో ఆగడంతో దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ప్రయాణికులకు సాదరస్వాగతం పలికారు. స్టేషన్లో దిగిన వారికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపిలు, ఎంవివి.సత్యన్నారాయణకి, జివిఎల్ నరసింహారావు, రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. దువ్వాడ స్టేషన్‌లో స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్‌కు ఆరు నెలలు ప్రయోగాత్మక హాల్ట్ శాశ్వతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ నుంచి కె. ఈశ్వర్, వి. జాషువా, వీర్రాజు, ఎంఎస్ఎన్. మూర్తి, లయన్స్ క్లబ్ కూర్మన్నపాలెం సభ్యులు ఎ.మురళీధర్‌రెడ్డి, కెవి. ప్రసాద్, కె.శంకరరావు, సీతారామరాజు, ప్రసాద్ నాయుడు, బంగారరాజు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి టిడిపి ప్రాధాన్యం

మహాశక్తి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి -గోపాలపట్నం : మహిళా సంక్షేమానికి టిడిపి అధిక ప్రాధాన్యతనిస్తోందని, అందుకే మినీ మేనిఫెస్టోలో అధినేత చంద్రబాబు భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్‌లో మహిళలకు పెద్దపీట వేశారని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. గురువారం 56వ వార్డు రామ్మూర్తి పంతులుపేట పైడితల్లమ్మ గుడి వద్ద మహాశక్తి ప్రచార రథాన్ని ప్రారంభించారు. తెలుగు మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో మహిళలదే సింహభాగమని, తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.ప్రచారంలో భాగంగా నిత్యావసరాలు, కూరగాయల ధరలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలుగు మహిళలు నినాదాలు చేశారు. కంచరపాలెం కాయగూరల దుకాణంలో టమాటాలు ధరలను ఎమ్మెల్యే పరిశీలించారు. పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు రంగనాయకులు, కార్పొరేటర్లు సరగడం రాజశేఖర్, వెంకట రమేష్, తెలుగు మహిళ విశాఖ అధ్యక్షురాలు అనంతలక్ష్మి, పశ్చిమ అధ్యక్షురాలు లాలం లావణ్య , జనరల్ సెక్రెటరీ అనూష, కాంగ్రెగుల లావణ్య , తోట రత్నం, ఈశ్వరి, సర్వసిద్ధి శ్రీలక్ష్మి, రాజామణ్ణి, ధనలక్ష్మి , కరిమజ్జు జ్యోతి, రాధ పాల్గొన్నారు.

పద్మనాభం: తెలుగుదేశం మహాశక్తి ప్రచారయాత్రలో భాగంగా పద్మనాభం మండలం బి.తాళ్లవలస, బొచ్చపేట గ్రామాల్లో తెలుగు మహిళ రాష్ట్రఉపాధ్యక్షురాలు కె లీలావతి ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతోపాటు, తెలుగుదేశం మేనిఫెస్టోలో పొందుపరిచిన భవిష్యత్ గ్యారెంటీ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కె.రమణ పాల్గొన్నారు

ప్రకృతి వ్యవసాయ విధానంలో ఆరోగ్యకరమైన పంటలు

ప్రజాశకి-ఆనందపురం : ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించే పంటలు ఆరోగ్యానికి మేలు చేకూరుతాయని జిల్లా రీజినల్ మేనేజర్ ప్రకాష్ అన్నారు. గురువారం మండలంలో తర్లువాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం విధానంలో పంటల సాగుపై రీజనల్ అధికారులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహనరావు మాట్లాడుతూ, పండ్ల తోటలలో ఆకుకూరలు, కూరగాయలు, తీగజాతి పంటలను, సరిహద్దు పంటలుగా మొక్కజొన్న, కంది, జొన్న పంటలను వేసుకోవాలన్నారు.ప్రకృతి విధానంలో సాగుతో తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడులను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో రీజనల్ అధికారులు హేమాసుందర్, ప్రకాష్ పాల్గొన్నారు.

జివిఎంసి మేయర్, కమిషనర్ల దృష్టికి వార్డు సమస్యలు

ప్రజాశక్తి-గాజువాక : 65వ వార్డులో ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మలకు గురువారం వినతిపత్రాలను అందజేసినట్లు వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు తెలిపారు. వార్డు పరిధిలోనికొండవాలు ప్రాంతాలలోని అపరిష్కృత సమస్యలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వివరించామన్నారు. ఆయా ప్రాంతాల్లో రక్షణ గోడలు, వీధిరోడ్లు, కల్వర్టులు, గెడ్డల ఆధునికీకరణ, భానోజీతోట కాలనీ స్కూల్, సామాజిక భవనం దుస్థితి, పార్కులు, వీధి దీపాలు, తదితర సమస్యలపై ఇరువురితో సమారు గంటన్నర చర్చించి, వాటిని పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. తొమ్మిది పనులకు సంబంధించి అంచనాలు రూపొందించి వాటికి టెండర్లు పిలవాలని కోరారు.

ప్రజాగాయకుడు గద్దర్‌కు ఘననివాళి

గద్దర్‌కు నివాళులర్పిస్తున్న సోములు, తదితరులు

ప్రజాశక్తి -గోపాలపట్నం : విప్లవకారుడిగా, కవిగా, రచయితగా, గాయకుడిగా, నటుడిగా, దళితజన బాంధవుడిగా విభిన్న పాత్రలు సమర్థవంతంగా పోషించిన మహావ్యక్తి గద్దర్ అనిగోపాలపట్నం కళాసేవ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు కొనియాడారు. గురువారం తెలంగాణ ఉద్యమ నౌక గద్దర్ సంస్మరణ సభ కళా పీఠం ఆధ్వర్యంలో నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి ప్రముఖ రంగస్థలం నటులు గులిమి అప్పారావు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. జననాట్యమండలిని స్థాపించి సామాజిక రుగ్మతలను ప్రశ్నించడంతోపాటు ప్రభుత్వాలను నిలదీయడం, ప్రజలను చైతన్యవంతం చేసిన గద్దర్ మరణం యావత్ ప్రజానీకానికి తీరనిలోటన్నారు. గోపాలపట్నం కళా పీఠం గౌరవ అధ్యక్షులు తాండ్రంగి రామారావు, ప్రధాన కార్యదర్శి సింహాచలం నాయుడు ఉపాధ్యక్షుడు గంపల అప్పారావు, మాజీ అధ్యక్షుడు చందు సుబ్బారావు, సభ్యులు కెఎన్ఆర్.రావు, శ్రీనివాసరావు, పాణిగ్రాహి, రామచంద్ర రావు, వెంకటరావు, అండిబోయిన శ్రీను, సింహాచలం పాల్గొన్నారు

భీమునిపట్నం :ప్రజా గాయకులు గద్దర్ చిత్ర పటానికి పలు దళిత సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి భాగం గోపాలరావు, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగం లక్ష్మి, దళిత సంఘాల నాయకులు పి.నరసింగరావు, ఎం శివ, కె అప్పలరాజు పాల్గొన్నారు

స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్‌కు 'ఆదర్శ' విద్యార్థులు

ప్రజాశక్తి- పెందుర్తి : 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీస్‌బ్యారెక్స్ వద్ద నిర్వహించే వేడుకల్లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే మార్చ్‌ఫాస్ట్‌కు స్థానిక ఆదర్శ డిగ్రీ కళాశాలకు చెందిన 29 మంది విద్యార్థినులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ టి.తియోపిలస్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యస్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పరేడ్‌కు ఎంపిక చేసిన ఆదర్శ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ టి.తియోపిలస్, ప్రిన్సిపల్ ఎస్ఇ. ఫ్లోరా వైస్ ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవిబాబు, రెడ్‌క్రాస్ జిల్లా ప్రతినిధి జాన్ అభినందించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు గౌతంబాబు, అచ్చమ్మ, మంజుల పాల్గొన్నారు

బీమా తక్షణ సాయం అందజేత

ప్రజాశక్తి -ములగాడ: ములగాడ హౌసింగ్ కాలనీ, గణపతినగరానికి చెంది షేక్ జాఫర్ (38) బుధవారం సాయంత్రం ఆకస్మికంగా మరణించారు. మృతుని కుటుంబాన్ని 59వ వార్డు వైసిపి అధ్యక్షుడు, వైఎస్ఆర్‌టియు కన్వీనర్ పుర్రె సురేష్‌యాదవ్ గురువారం పరామర్శించారు. వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం కింద మృతుడు జాఫర్ భార్య షేక్ ఫాతిమాకు రూ.పదివేలు బీమా పరిహారం అందజేశారు.కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రటరీ ప్రసాద్, సచివాలయం కన్వీనర్ అప్పలరాజు, స్థానిక నాయకులు చిరంజీవి, రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆయుష్ బాలుర విద్యాలయంలో సత్య సాయి సేవా సంస్థలు, విశాఖ జోన్, స్థానిక సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. మోషన్ స్మాల్ హెల్ప్ ఐ కేర్, విశాఖ ఐ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో వైద్య శిబిరం కో ఆర్డినేటర్ ఇ సాయికృష్ణ, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ పి బాల, సమితి సేవాదళ్ కోఆర్డినేటర్ ఎం ఎస్ రావు, విద్యాలయం ప్రిన్సిపల్ ఎం శివలక్ష్మి పాల్గొన్నారు

తుమ్మపాల సుగర్స్‌ను అమ్మాలని చూస్తే సహించం

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి వివి రమణ సహకార సుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం లిక్విడేటర్ పెట్టి అమ్మాలని ప్రయత్నం చేస్తే ఊరుకోనేది లేదని రైతు సంఘాల నాయకులు స్పష్టం చేశారు. స్థానిక దొడ్డి రాము నాయుడు కార్మిక కర్షక నిలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుగర్ ఫ్యాక్టరీ లిక్విడేషన్‌ను అడ్డుకునేందుకు 9 మంది రైతులు హైకోర్టు ఆశ్రయించారని, సహకార సంఘాలను జనరల్ బాడీ వేయకుండా, రైతులతో చర్చలు జరపకుండా అమ్మడం కుదరదని కోర్టు స్టే ఇచ్చిందని పేర్కొన్నారు. చెరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 11 సహకార ఫ్యాక్టరీలుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆరు ఫ్యాక్టరీలను అమ్మాలని చూడడం దుర్మార్గమన్నారు. రైతులు, ఫ్యాక్టరీలను సంప్రదించకుండా ఈ విధంగా నిర్ణయం తీసుకోవడంపై చిత్తూరు జిల్లా రేణిగుంట సహకార సుగర్ ఫ్యాక్టరీకి గతంలోని స్టే ఇవ్వగా, ఇప్పుడు అనకాపల్లి సుగర్ ఫ్యాక్టరీకి స్టే ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సహకార ఫ్యాక్టరీలను ఆధునికీకరించి ఇథనాల్ యూనిట్ ఏర్పాటు చేసి రైతులను కార్మికులను ఆదుకోవాలని కోరారు. అనకాపల్లి చెరకు పరిశోధన స్థానం నుండి అధిక దిగుబడినిచ్చే చెరకు వంగడాలను సబ్సిడీపై ఇవ్వాలని, చెరకు విస్తీర్ణం పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకులు కె.నూకేశ్వరరావు, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎ.బాలకృష్ణ, స్వరాజ్య వేదిక నాయకులు గాడి బాలు, ఏపి రైతు సంఘం నాయకులు గండి నాయన బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు


కోర్టు స్టే ఆర్డర్‌ను చంద్రబాబుకు చూపిస్తున్న నాగజగదీష్

నాగజగదీష్‌కు చంద్రబాబు అభినందనలు

ప్రజాశక్తి-అనకాపల్లి

స్థానిక వివి రమణ సహకార చక్కెర కర్మాగారం లిక్విడేషన్‌పై హైకోర్టు స్టే తీసుకొచ్చిన సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావును టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అభినందించారు. పార్వతీపురం పర్యటన సందర్భంగా బాబును నాగ జగదీష్ కలిశారు. అనకాపల్లిలో మంత్రి అమర్నాథ్ వైఖరి, భూకబ్జాల గురించి చంద్రబాబుకు వివరించారు. తుమ్మపాల చక్కెర కర్మాగారం యొక్క రూ.350 కోట్లు విలువగల 34 ఎకరాలు భూమిని మంత్రి అమర్నాథ్ కాజేయడానికి పన్నిన కుట్రను హైకోర్టు ద్వారా అడ్డుకున్నామని, ఇందుకుగాను ఈ ప్రాంత రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారని నాగజగదీష్ తెలిపారు. దీనికి స్పందించిన బాబు కష్ట కాలంలో రైతులకు మీరు మంచి సహకారం అందించారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతుల తరపున హైకోర్టును ఆశ్రయించడం అభినందనీయమని చంద్రబాబు పేర్కొన్నారు.

కాలువల మరమ్మతులకు నిధుల కేటాయింపు

ప్రజాశక్తి- అనకాపల్లి : మండలంలోని తగరంపూడి గ్రామంలో కాలువల మరమ్మతుకు రూ.2 లక్షలు కేటాయించినట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. గ్రామంలో గురువారం ఎంపిపి గొర్లి సూరిబాబు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ పనితీరుపై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అనంతరం మంత్రి అంగన్వాడీ భవనానికి వెళ్లి చిన్నారులకు అన్నప్రాసన చేశారు. నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, మండల అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద, వైస్ ఎంపీపీ అయిత ఆనంద రాము, సర్పంచ్ యాదగిరి అప్పారావు, ఒమ్మి మధు, సూరి అప్పారావు, పాల్గొన్నారు.

ఘనంగా జైవీర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి : మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తనయుడు, యువ నాయకులు దాడి జైవీర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ 80వ వార్డు అరుంధతి నగర్ (పల్లపు వీధి) అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు ఆ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి కొణతాల భాస్కరరావు ఆధ్వర్యంలో 12 కుర్చీలు, కూలింగ్ వాటర్ క్యాన్, జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రానికి 12 ఇవ్వడం జరిగింది. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్, స్టాఫ్, వైసిపి నాయకులు పెంటకోట సన్యాసినాయుడు, ఆళ్ళ శంకర్, పెట్ల నాగేశ్వరరావు, మద్దాల సురేష్, విల్లూరి శేఖర్, పొలిమేర అరవింద్, భరత్, పాల్గొన్నారు.

గ్రోయిన్ల పరిశీలన

ప్రజాశక్తి- అనకాపల్లి : మండలంలోని సీతానగరం వద్ద శారదా నదిపై గ్రోయిన్లను మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ టీడీపీ నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా తగరంపూడి పంచాయతీ, గదబుపాలెం గ్రామంలోని గిరిజనులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించలేని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

రైతులకు కంది విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి- బుచ్చెయ్యపేట : మండలంలోని రాజాం రైతు భరోసా కేంద్రంలో గురువారం రైతులకు కంది విత్తనాలను ఉచితంగా వ్యవసాయ శాఖ సిబ్బంది పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీఈఓ సంతోష్ మాట్లాడుతూ రైతులు కందులు వేయడం వల్ల అదనపు ఆదాయం వస్తుందన్నారు. ఈ కంది చెట్టు పక్షి స్థావరాలుగా ఉపయోగపడతాయని, మేలు చేసే పురుగు సంతతి పెరుగుతుందని తెలిపారు.

ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి- అనకాపల్లి

యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక సిఐటియు కార్యాలయంలో సంఘం నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.శ్రీలక్ష్మి పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ హక్కులు-బాధ్యతలు మనకు సమానమని, అధ్యయనం అధ్యాపనం, సామాజిక స్పృహతో పని చేస్తున్నామని సూచించారు. ఉపాధ్యాయులకు నిరంతరం సేవలందిస్తూ సామాజిక స్పృహతో మేటి సంఘంగా నిలిచిందని తెలిపారు. మనమంతా సంఘ ఆశయాల కనుగుణంగా పనిచేయాలని చెప్పారు. చెన్నుపాటి లక్ష్మయ్య, దాచూరి రామిరెడ్డి, అప్పారి వెంకటస్వామి, నాగటి నారాయణకు జోహార్లర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రమేష్ రావు, ఎల్లయ్య బాబు, సుభాషిణి, గేదెల శాంతి దేవి, కామరాజు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబ్బాయి

వేతన బకాయిలు చెల్లించాలని

ఉపాధి హామీ కూలీల ఆందోళన

నినాదాలు చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

ప్రజాశక్తి - పరవాడ

ఆరు వారాలుగా బకాయి ఉన్న కూలి డబ్బులను చెల్లించాలని, ఏడాదికి 200 పనిదినాలు కల్పించాలని కోరుతూ మండలంలోని బొద్దవానిపాలెం ఉపాధి హామీ పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్య నారాయణ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందన్నారు. తట్ట, పార, గుణపం వంటి పరికరాలకు డబ్బులు చెల్లించాలని కోరారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ఉన్న నిధుల్ని తగ్గించి కార్పొరేట్ సంస్థలకు ఇవ్వడం దుర్మార్గమన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల వల్ల సామాన్యులు బతకడం కష్టంగా ఉందని, ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, పార్వతి, రవణమ్మ, జ్యోతి, ధనలక్ష్మి, అప్పారావు, శ్రీను, నాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఈ-ఇన్సూరెన్స్ పాలసీలు నిలుపుదల చేయాలని నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈ -ఇన్సూరెన్స్ పాలసీలను నిలుపుదల చేయాలని, బీమా పాలసీలకు జిఎస్‌టిను వ్యతిరేకిస్తూ స్థానిక యల్ఐసి కార్యాలయం ఎదుట బీమా ఏజెంట్స్, ఖాతాదారులు ఏజెంట్స్, ఏఓఐ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏజెంట్స్ ప్లే కార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ఏఓఐ యూనియన్ అధ్యక్షులు పెంటకోట సైదునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గొర్లి శంకరరావు, వెన్నెల సన్యాసి రావు, కోశాధికారి కరణం మాణిక్యంరావు, పీలా శ్రీనివాసరావు, నడిశెట్టి అప్పారావు, కొణతాల నూక అప్పారావు మాట్లాడుతూ కస్టమర్స్‌కి బోనస్ రేట్లు పెంచాలని, ఏజెంట్ల ప్రొఫెషనల్ టాక్స్ రద్దు చేయాలని, లేట్ ఫీజు మీద జీయస్టీ అమలు చేయడం దారుణమన్నారు. డైరక్ట్ మార్కెటింగ్‌ని నిలుపుదల చేయాలని, గ్రాట్యుటిని పెంచాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐతా రాము, రొంగలి వెంకట్రావు, అలంక నాగేష్, దుర్గారావు, హనుమంతరావు, బొండా నూకరాజు, కొయిలాడ శివాజీ, సత్యారావు, చింత సురేష్, కాండ్రేగుల సంతోష్ కుమార్, ముమ్మన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-పరవాడ : జివిఎంసి 79వ వార్డు లంకెలపాలెం పరిధి గొల్లపేట, బీసీ.కాలనీ, లంకెలపాలెం గ్రామంలో బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం కిట్లును గురువారం ఆ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పంపిణీ చేశారు. మంచి పౌష్టికాహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యం గల బిడ్డలకు జన్మనివ్వాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా ఎంవిఆర్ ఉచిత తీర్థయాత్రలు

ప్రజాశక్తి-చోడవరం : ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత నిత్య తీర్థ యాత్రలు జోరుగా కొనసాగుతున్నాయి. అన్నవరం, సింహాచలం, కనకమాలక్ష్మి ఆలయాల దర్శనానికి భక్తులతో గురువారం చోడవరంలో యాత్ర బస్సు బయలుదేరింది. ఈ యాత్రలో భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రికి అల్పాహారం, తాగునీటి సదుపాయాలు కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంవిఆర్ టీం మాడుగుల మండలం పోతనపూడి గ్రామంలో పలువురు నాయకులను కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ పిఏ సతీష్ కుమార్, అనకాపల్లి జిల్లా ఎంవిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

తీర్థయాత్రకు బయలు దేరిన భక్తులు

తగరంపూడి వంతెన పునర్నిర్మాణం తక్షణమే చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

మండలంలోని తగరంపూడి మెయిన్ రోడ్డులోని శిథిలావస్థలో ఉన్న ఆర్ అండ్ బి రహదారిపై గల వంతెన పునర్నిర్మాణం తక్షణమే చేపట్టాలని వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ఆర్ అండ్ బి అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డిఈ ధనుంజయ్ కు వినతి పత్రం అందజేశారు. తుమ్మపాల నుంచి కొండ్రం వెళ్లే దారిలో తగరంపూడి వద్ద ఆర్ అండ్ బి రహదారిపై వంతెన పూర్తిగా మట్టిలోకి కుంగిపోయి శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ప్రతిరోజూ ఈ వంతెన పైనుంచి వెంకుపాలెం, సీతానగరం, తగరంపూడి, జగన్నాథపురం, మెట్టపాలెం, చాకిపల్లి, రామజోగిపాలెం తదితర గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై నుండి వాహనాలు వెళ్లే సమయంలో ఒత్తిడికి గురైక కూలితే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. అధికారులు తక్షణమే ఆ స్థలంలో 7 మీటర్ల వెడల్పుతో కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బొడ్డపాటి చిన్న రాజారావు, పాకలపాటి రాజాబాబు, నందవరపు కుమార్, దాడి రాము, సంబారు రమణ, ఇంటి త్రినాథ్, నాగభూషణం, ఓమ్మి శ్రీను, కోటిపల్లి శ్రీను, ఆడారి రవికుమార్ పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న వైసిపి నేత దాడి రత్నాకర్

తగరంపూడి బ్రిడ్జి నిర్మాణానికి రూ.20లక్షల మంజూరు : మంత్రి

మండలంలోని తగరంపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తగరంపూడి బ్రిడ్జి నిర్మాణానికి రూ.20 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

పేట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది జెడ్పీ ఉన్నత పాఠశాలలో 500 మంది విద్యార్థులకు గురువారం మధ్యాహ్న భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. గాజువాక సిఎల్‌సి చర్చి బిషప్ సుధీర్ కె.మహంతి దంపతులు వీటిని సమకూర్చారు. ఈ ప్లేట్లను విద్యార్థులకు ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా అందజేశారు. ఈ ప్రాంతంలో విశేష సేవలు అందిస్తున్న మహంతి దంపతులను ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి దొండా రాంబాబు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, వైస్ ఎంపిపి దొండా లలితానారాయణ మూర్తి, హెచ్ఎం శేషుబాబు పాల్గొన్నారు.

హెరిటేజ్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని పెదపూడి గ్రామంలో హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు గోకవాడ కోటేశ్వరరావు పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 100 పశువులకు తనిఖీలు నిర్వహించి అవసరమైన మందులను, పాల దిగుబడికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.మనోజ్ కుమార్, హెరిటేజ్ డెయిరీ మేనేజర్ వి.సుబ్రహ్మణ్యం, వెట్నరీ అసిస్టెంట్లు నానాజీ, రాము, సంఘ కార్యదర్శి జి బలరాంకృష్ణ, పాడి రైతులు పాల్గొన్నారు.

నవ ధాన్యాల సాగుతో భూమికి మేలు

ప్రజాశక్తి-సబ్బవరం : ఖరీఫ్‌లో వరిపంట వేసే ముందు నవ ధాన్యాల పంటలు వేయడం వల్ల భూమిలో జీవ వైవిధ్యం, కార్బన్ శాతం పెరిగి పంటకు కావలసిన సూక్ష్మ, స్థూల పోషకాలు అందుతాయని ప్రకృతి వ్యవసాయం ఆర్‌టిఒ హేమసుందర్ అన్నారు. మండలంలోని అదిరెడ్డిపాలెం గ్రామంలో అదిరెడ్డి రమణ అనే రైతు పొలంలో వేసిన నవధాన్యాల పచ్చి రొట్టను పరిశీలించారు. ఈ నవధాన్యాలు వేయడం వల్ల వరి పంటకు తెగుళ్లు, పురుగులు రానివ్వకుండా చేయడమే కాకుండా భూమి గుల్ల బారి అధిక దిగుబడులు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది గణేష్, వెంకట లక్ష్మి, లక్ష్మణరావు, పద్మ పాల్గొన్నారు.

జాతీయ ఫెలోషిప్‌కు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2023-24 సంవత్సరానికి ఎస్టీ విద్యార్థుల ఉన్నత విద్య కోసం 'నేషనల్ ఫెలోషిప్ అండ్ స్కాలర్ షిప్' పథకం కింద నేషనల్ ఫెలోషిప్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా గిరిజన సంక్షేమ సాధికార అధికారి వి. నాగ శిరీష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పిహెచ్‌డి /ఇంటిగ్రేటెడ్ ఎంఫిల్ పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లను అభ్యసించడానికి ఎంపికైన అభ్యర్థులకు ఈ ఫెలోషిప్ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. కేటాయించబడిన 750 స్లాట్‌లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు https://fellowship.tribal.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు మంత్రిత్వ శాఖ సూచించిన పోర్టల్ సందర్శించవచ్చని తెలిపారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో గురువారం మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మద్దతుతో రాజయోగ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ అండ్ ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఐశ్వర్య విశ్వవిద్యాలయ యూత్ వింగ్ శారీరక, మానసిక ఆరోగ్యం శ్రేయస్సుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆధ్యాత్మిక గురువు కె.శ్రావణ్ కుమార్ వ్యక్తిగత సమగ్ర శ్రేయస్సు కొరకు శారీరక, మానసిక ఆరోగ్యం ఆవశ్యకతను తెలియజేశారు. ఆరోగ్యకరమైన శరీరం తరచుగా ఆరోగ్యకరమైన మనస్సుకు దోహదం చేస్తుందని కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, కళాశాల అధికారులు కె.పార్వతి, మైత్రీ, ఎ.కృష్ణనాగ్ పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

సుంకర లక్ష్మి ఒకరే నామినేషన్ దాఖలు

నామినేషన్ దాఖలు చేస్తున్న సుంకర లక్ష్మి

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

మండల కేంద్రం బుచ్చయ్యపేట సర్పంచ్ స్థానం ఉప ఎన్నిక ఏకగ్రీవం కానుంది. గ్రామపంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఎం.కామేశ్వరరావుకు గురువారం సుంకర లక్ష్మి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. గత ఏడాది జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో బుచ్చయ్యపేట గ్రామ సర్పంచ్ సుంకర సూరిబాబు అకాల మరణం చెందడంతో ఉప ఎన్నిక జరుగుతోంది. గ్రామపెద్దలు టిడిపి, వైసిపి నేతలు పార్టీల వారీగా సమావేశాలు నిర్వహించుకున్నారు. గ్రామస్తులందరూ ఒక అంగీకారానికి వచ్చి బాధిత కుటుంబానికి అవకాశం ఇవ్వాలని తీర్మానించారు. దీంతో సూరిబాబు సతీమణి సుంకర లక్ష్మి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం స్క్రూట్నీ అనంతరం లక్ష్మి అభ్యర్థిత్వాన్ని అధికారులు ఖరారు చేయనున్నారు. టిడిపి నేతగా, పాల సంఘం అధ్యక్షుడిగా సర్పంచ్‌గా సుంకర సూరిబాబు గ్రామంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆయన సతీమణికే గ్రామస్తులంతా సర్పంచ్‌గా అవకాశం కల్పించారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు డొంకిన అప్పలనాయుడు, గణపతిరాజు బాబు, ఎంపిటిసి సూరిశెట్టి వెంకటరమణ, పాల సంఘం అధ్యక్షులు సుంకర బాబ్జి, సుంకర శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఘట్టం

దేవరాపల్లి : మండలంలోని ఎన్.గజపతినగరం, నాగయ్యపేట పంచాయితీలలో వార్డు మెంబర్ల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ గురువారం సాయంత్రంతో ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పివివివిఎస్.ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగుతుందన్నారు. నామినేషన్ల ఉపసంహారణకు ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. అనంతరం అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామన్నారు. అభ్యర్థుల నామినేషన్ల పేర్లను ఎంపీడీవో కార్యాలయం నోటీసు బోర్డులో పెట్టారు. ఎంపీడీవో సిహెచ్.సుబ్బలక్ష్మి, పరిపాలన అధికారి జివి.రమణ పాల్గొన్నారు.

సాఫీగా మండల పరిషత్తు సమావేశం

వినిపించని టిడిపి వాయిస్

మాట్లాడుతున్న ఎంపిడిఒ హేమసుందరరావు

ప్రజాశక్తి - పరవాడ

పరవాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, నీటిపారుదల, గృహ నిర్మాణం, ఆర్ అండ్ బి తదితర శాఖల పనితీరుపై చర్చించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వారివారి పంచాయతీల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు ఆర్ అండ్ బి అధికారిపై విరుచుకుపడ్డారు. గ్రామంలో రోడ్డులు ఆక్రమణకు గురవుతున్నా, రోడ్డు మీద ఇనుము, తుక్కు వేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగజేస్తున్నా స్క్రాప్ వ్యాపారులపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. తాణాం సర్పంచ్ కన్నూరు దేవి మాట్లాడుతూ తమ పంచాయతీలో ఎన్ఆర్ఇజిఇఎస్ పనులు మూడు సంవత్సరాలుగా జరగలేదని, దీనికి కారణాలు తెలియజేయాలని ఎంపిడిఒ హేమ సుందర్‌రావును నిలదీశారు. వీటిపై విచారణ చేస్తామని ఎంపిడిఒ బదులిచ్చారు. వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరరావు మాట్లాడుతూ రావాడ పంచాయతీలో జగనన్న లేఅవుట్ వేశారని, పట్టాలు కూడా ఇచ్చారని, ఒకరు కోర్టుకు వెళ్లడంతో ఇళ్ల నిర్మాణం ఆగిపోయిందని, వేరొక్క చోట లేఅవుట్ వేసి బాధితులకు కేటాయించాలని కోరారు. ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ సభ్యులు మండలంలోని ప్రధాన సమస్యలపై తమ వాయిస్‌ను వినిపించలేదు. మొత్తం మీద ఈ సమావేశం ఏకపక్షంగా సాగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, ఎంపిడిఒ హేమ సుందర్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సైనికుల సేవలు మరువలేనివి

ప్రజాశక్తి- వడ్డాది : సైనికులు దేశానికి చేసిన సేవలు మరువలేనివని లోపుడి సర్పంచ్ మెరుగు కుమారి బాబురావు అన్నారు. బుచ్చయ్యపేట మండలం లోపూడి, బంగారు మెట్ట, గంటి కొర్లం, ఎల్ సింగవరం, వడ్డాది తదితర గ్రామాల్లో మన దేశం మన భూమి కార్యక్రమం గురువారం నిర్వహించారు పంచాయతీ భవనాలు, పాఠశాలల వద్ద శిలాఫలకాలు ఏర్పాటు చేసి ఆయా గ్రామాల్లో ఉన్న రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల పేర్లను నమోదు చేశారు. ఇందులో భాగంగా దేశానికి సేవ చేసి ఉద్యోగ విరమణ చేసిన బంగారు మెట్ట గ్రామానికి చెందిన పందల జోగు నాయుడును సన్మానించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది షేహనాజ్ బేగం, సచివాలయ సెక్రెటరీ సతీష్, ఎంపీటీసీ ఎల్లపు జగ్గారావు, యనమల వాసు, వినయ్ పాల్గొన్నారు

కశింకోట : నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉగ్గినపాలెం గ్రామంలో ఎంపిపి కలగా లక్ష్మి చేతుల మీదుగా గురువారం కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కలగా గున్నయ నాయుడు, ఎమ్‌పిడిఓ రవికుమార్, గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఎంపిపి కలగా లక్ష్మి

చీరలు, దుప్పట్లు, బియ్యం పంపిణీ చేస్తున్న ట్రస్టు నిర్వాహకులు

మదర్ ఛారిటబుల్ ట్రస్టు వార్షికోత్సవం

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక మదర్ ఛారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవం గురువారం ట్రస్టు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ కేక్‌ను కట్ చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సిఐ పి.రంగనాథం మాట్లాడుతూ మదర్ ఛారిటబుల్ ట్రస్ట్ చేపట్టే కారక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. 8 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన ట్రస్ట్ అధినేత డాక్టర్ వి.సత్యగంగరాజును ఆయన అభినందించారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు, దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకురాలు డి.పద్మావతి, ట్రస్ట్ డైరెక్టర్లు పి.శ్రీనివాసరావు, పి.తారకేశ్వరి, రమేష్, విలియం కేరి, మౌనిక, సుశీల, పల్లా రమణ, కోటిలింగం పాల్గొన్నారు.

ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియకు సమయం పొడిగించాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : ఓటర్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలని, సమగ్ర ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియకు ఎన్నికల సంఘం సమయం పొడిగించాలని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కోరారు. గురువారం స్థానిక న్యూ కాలనీ రోటరీ కళ్యాణ మండపంలో పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగ ఓట్ల తొలగించడంపై టీడీపీ శ్రేణులు దృష్టి సారించాలని కోరారు. సమగ్ర ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియలో పాల్గొనని బిఎల్ఓలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మళ్ళ సురేంద్ర, బిఎస్ఎంకె జోగి నాయుడు, పోలారపు త్రినాథ్, బొద్దపు ప్రసాద్, సబ్బవరపు గణేష్, ఆళ్ల రామచంద్రరావు, సిరసపల్లి సన్యాసిరావు, ధనాల విష్ణు చౌదరి, బూత్ ఏజెంట్లు, యూనిట్ క్లస్టర్ ఇన్‌ఛార్జులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం

ప్రజాశక్తి-చోడవరం : గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్య వాహనంలోనే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. బుచ్చయ్యపేట మండలం గున్నెంపూడి గ్రామానికి చెందిన గర్భిణి సోమిరెడ్డి శిరీషకు పురిటి నొప్పులు రావడంతో 108 వాహనం ద్వారా అనకాపల్లి తరలిస్తుండగా చోడవరం దగ్గరికి వచ్చేసరికి నొప్పులు ఎక్కువై వాహనంలో ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చింది. వైద్య సేవలు అందించిన 108 సిబ్బంది వై అప్పలనాయుడు, వై మణికంఠకు శిరీష బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-చోడవరంద : విశాఖ పబ్లిక్ లైబ్రరీలో ఏపీ నిరుద్యోగ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జరుగు రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగ సమితి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుర్ర రమణ గురువారం ఒక కోరారు. ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయకపోవడంతో రాష్ట్రంలో నిరుద్యోగులు పెరిగారని, దీంతో నిరుద్యోగులు ఆందోళన చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందని పేర్కొన్నారు. భవిష్యత్తు కార్యక్రమం రూపొందించడానికి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు రమణ తెలిపారు.

జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

ప్రజాశక్తి- అనకాపల్లి : రాష్ట్రంలో వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలపై చేస్తున్న దౌర్జన్యం, పెట్టే కేసులు సరిపోక ఇప్పుడు చంద్రబాబుపైనే హత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను నిస్సహాయులను చేయడమే కాకుండా వారిని కూడా అధికార పార్టీ నేరాల్లో భాగస్వాములను చేస్తూ సరికొత్త మార్గానికి జగన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఆరోపించారు. జిల్లా మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఏ పనీ చేతకాదని, మొరగడం ఒకటే తెలుసని ఎద్దేవా చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు బోడి వెంకట్రావు, పొలిమేర నాయుడు, అండిబోయిన శేషు, సాలాపు నాయుడు, కాండ్రేగుల సత్యనారాయణ, దూలం ప్రసాద్ పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

గొలుగొండలో మాత్రలు వేస్తున్న వైద్యులు

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అనకాపల్లి, విశాఖ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వైద్య సిబ్బంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. నులిపురుగులపై అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి-కోటవురట్ల: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిహెచ్సి వైద్య సిబ్బంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. పిహెచ్ వైద్యులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ, 5399 మంది విద్యార్థులకు గాను ఉండగా5068 మందికి మాత్రలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నక్కపల్లి:మండలంలోని గురువారం నులిపురుగుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు, అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసారు.స్థానిక ఎస్సీ, వీవర్స్ కాలనీలో అంగన్వాడి కేంద్రాల్లో ఎంపీపీ రత్నం చేతుల మీదుగా చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లలిత, అంగన్వాడి కార్యకర్తలు దుర్గారాణి, లక్ష్మి ,వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

గొలుగొండ:గొలుగొండలో వైద్యాధికారి శ్యామ్కుమార్, చీడిగుమ్మలలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, కస్తూర్బా పాఠశాలలో డాక్టర్ అశ్వినిశైలజ, ఎంపిడిఒ డేవిడ్రాజులు విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు.

ఎంవిపి.కాలనీ : జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం ఈస్ట్ పాయింట్ కాలనీ పెద వాల్తేర్ వద్ద ఉన్న కెడిపిఎం ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎపి బాలల హక్కుల కమిషన్ గౌరవ సభ్యులు గొండు సీతారాం విద్యార్థులకు అలబోండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. డిఎంఅండ్హెచ్ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు, జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 98శాతం మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేయించినట్లు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ గంగునాయుడు తెలిపారు. గురువారం తర్లువాడ జడ్పిహెచ్ పాఠశాలలో ఎంపిపి డాక్టర్ మజ్జిశారదా ప్రియాంక, వైసిపి మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు డీవార్మింగ్డేను ప్రారంభించారు. పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ఎం. గంగునాయుడు, ఎంఇఒ ఎన్.గంగరాజు పాల్గొని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. ఆనందపురం పిహెచ్సి పరిధిలోని 15 సచివాలయాల్లో 16708 పిల్లలను గుర్తించి, 16341 మంది పిల్లలతో ఆల్బెండజోల్ మాత్రలను వేయించడం ద్వారా 98శాతం లక్ష్యాన్ని పూర్తిచేశామని డాక్టర్ తెలిపారుఉ. మిగిలిన వారికి ఈ నెల 17న అందజేస్తామన్నారు.కార్యక్రమం డాక్టర్ షహనాజ్ సాదియా, సిహెచ్ఒ పి.సాంబమూర్తి ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

భీమునిపట్నం : స్థానిక జివిఎంసి ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సిహెచ్ సింహాచలం, ఎఎన్ఎం, పైడిరాజు, ఆశావర్కర్ మంగ వేణి, మీనాకుమారి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు 3లక్షలా 16వేలా 206మందికి ఆల్బండజోల్ మాత్రలు వేసేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్టు కలెక్టర్ రవి పఠాన్శెట్టి తెలిపారు. స్థానిక జీవీయంసీ ప్రధాన ఉన్నత పాఠశాలలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ హేమంత్తో కలసి పాల్గొన్నారు. ఎవరైనా మిగిలిపోతే వారికి ఈ నెల 19న వేయడం జరుగుతుందన్నారు. మండలంలోని గోపాలపురం మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఎంపిపి గొర్లి సూరిబాబు చేతుల మీదుగా కిశోర బాలలకు అల్బెండజోల్ మాత్రలను వేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఏఎన్ఎం, ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

దేవరాపల్లి : జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు గురువారం సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పడాల్ దాస్, ప్రధానోపాధ్యాయులు ఆర్జె మనోహర్, వెలుగు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని తారువ, నాగయ్యపేట గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో నులిపురుగుల నివారణ మాత్రలను పలువురు చిన్నారులకు వేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి హారిక, ప్రోగ్రామ్ అధికారి కిషోర్, ఆశ వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట బాలికల ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు గురువారం మింగించారు. వైద్యాధికారిలు డాక్టర్ తిరుపతిరావు, యశోద, హైస్కూల్ హెచ్ఎం స్వర్ణ కుమారి, వైద్య ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, సత్యవతి, సూపర్వైజర్లు రామ్మూర్తి, ప్రకాష్, సుభాని, రామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు పి.కమల, సిబ్బంది పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని పలు జెడ్పి హైస్కూళ్లలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒలు కె.సత్యనారాయణ, డివిడి ప్రసాద్, కె.కోటపాడు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : మండలంలోని రేగుపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను ఆ గ్రామ సర్పంచ్, యలమంచిలి నియోజకవర్గ సర్పంచ్ల సంఘం అధ్యక్షురాలు రాజాన వెంకటమహాలక్ష్మి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వై.మురళీధర్, డాక్టర్ డిఎంఎన్ సుగుణ, హెల్త్ ఎక్సెటెన్షన్ అధికారి డి నెహ్రూ, సతీష్, సుబ్బారావు, హైస్కూలు హెచ్ఎం ఎస్.రాజా, ఎఎన్ఎం ఎం.రామలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని బుచ్చయ్యపేట, తురకలపూడి పిహెచ్సిల పరిధిలో గల పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు, చిన్నారులకు గురువారం వైద్య సిబ్బంది నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న ఉమాదేవి

గిరిజనులకు అండగా ఉంటా

ప్రజాశక్తి -కోటవురట్ల: అణుకు గిరిజనుల సమస్యలు తీరేవరకు అండగా ఉంటానని జిల్లా పరిషత్ సభ్యురాలు సిద్దాబత్తుల ఉమాదేవి, సత్యనారాయణ తెలిపారు. 35 రోజులుగా గిరిజనులు చేపడుతున్న దీక్షా శిబిరం వద్దకు గురువారం వెళ్లి ఆమె సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గిరిజనులు చేపడుతున్న దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నానని, ప్రభుత్వం తక్షణమే వారి న్యాయమైన సమస్యలు తీర్చాలన్నారు. ఈనెల 19న జరగనున్న జిల్లా సర్వసభ్య సమావేశంలో ఈ అంశంపై సభ దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు డేవిడ్రాజు, ఆంజనేయులు, నానాజీ పాల్గొన్నారు.

ఆడిట్ నిర్వహిస్తున్న ప్రతినిధి

పలు పంచాయతీల్లో ఆడిట్

ప్రజాశక్తి -రావికమతం:మండలంలోని కవగుంట, పి.పొన్నవాలను గ్రామ పంచాయతీలను స్వచ్ఛ సర్వేక్షన్ పథకంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఎంపిక చేశాయి. ఇందులో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ ఆడిట్ ప్రతినిధి మోహన్ ఈ రెండు గ్రామపంచాయతీలో ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కవగుంట గ్రామ పంచాయతీలో సర్పంచ్ దాసరి సూర్యకుమారి, విరోధి రాజారావులు మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షన్ పథకంలో భాగంగా తమ గ్రామపంచాయతీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంపిక చేయడం పట్ల తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి వద్ద ఉన్న వారిని ఆడిట్ సిబ్బంది ప్రశ్నించి తనిఖీ నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగాభవాని, పంచాయతీ కార్యదర్శి స్వామి, వాలంటీర్ రవి, గ్రీన్ అంబాసిడర్ కళ్యాణం, అంగనవాడి కార్యకర్త రమణమ్మ, ఆయా లక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

కె.వల్లాపురంలో 'పొలం బడి'

ప్రజాశక్తి-మాడుగుల:మండలంలోని కింతలి వల్లా పురంలో గురువారం పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి వి.వాసుదేవరావు మాట్లాడుతూ, చివరి దమ్ములో రైతులు ఎకరానికి 25 కిలోల యూరియా, 50 కిలోల డిఎపి, 15 కిలోల పొటాష్ తప్పనిసరిగా వేయాలని కోరారు. రసాయనిక ఎరువులు అధిక మోతాదులో వాడటం సరికాదని, దీంతో భూసారం తగ్గుతుందని, వాతావరణ కాలుష్యం కూడా పెరుగు తుందన్నారు. వరి పంటలో వచ్చే తెగుళ్ల,పురుగులను గుర్తించడంపై బ్యాలెట్ బాక్స్ పరీక్ష ద్వారా అవగాహన కల్పించారు.

కోనేరు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్: మున్సిపాలిటీ 15వ వార్డు పెద్దపడ్డేపల్లి శివాలయం వద్ద కోనేరు అభివృద్ధి పనులు ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కోనేరును శుభ్రపరుస్తూ చుట్టూ ట్యాంకుబండ్ నిర్మించడం జరుగుతుందని తెలిపారు. గ్రీనరీతో పాటు ఇరువైపులా, వాకింగ్ ట్రాక్ 17 అడుగులు ఫెన్సింగ్, కూర్చునే రెస్ట్ బెంచీలు వంటి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 15 వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లి దొర చైర్పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ప్రోగ్రాం మేనేజర్

వెటర్నరీ ఆసుపత్రి తనిఖీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:సంచార పశు వైద్య సేవలుపై 1962 ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాసు సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సీపట్నం వెటర్నరీ ఏరియా ఆసుపత్రిలో సంచార పశు వైద్య సేవలకు సంబంధించి వాహనాల, సిబ్బంది పనితీరుపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రతిరోజు సుమారు 8 నుంచి 10 పశువులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించామన్నారు. పాడి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయి సిబ్బంది వెళ్లి సేవలందిస్తు న్నారన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ,ఎటువంటి ఇబ్బం దులు ఉన్నా 1962 కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు యమున, కే హరిత, అశోక్ పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నర్సీపట్నంలో గిరిజనులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం స్థానిక ఎల్ఐసి బిల్డింగ్ నుండి డిగ్రీ కళాశాల వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర ర్యాలీ చేపట్టారు. ఆదివాసీలు చేసిన దింసా నృత్యం ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివాసీల సమైక్యతా సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన గిరిజన ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు, ఆదివాసీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధనార్జన్ మాట్లాడుతూ, గిరిజన హక్కులను ప్రభుత్వం కాపాడాలని, 1/70 చట్టాన్ని పరిరక్షించాలన్నారు. ప్రైవేటు ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్స్ సౌకర్యాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మాట్లాడుతున్న ధనార్జన్

పెనుగొల్లు పిహెచ్సిలోనే ధర్మవరం గ్రామం

ప్రజాశక్తి -యస్ రాయవరం:ధర్మవరం అగ్రహారం గ్రామాన్ని పెనుగొల్లు పిహెచ్సీ పరిధిలోనే వుండేలా చర్యలు చేపట్టారని, ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు ఇచ్చినట్లు సిపిఎం జిల్లా నేత అప్పలరాజు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, ధర్మవరం అగ్రహారం గ్రామాన్ని విడదీసి సర్వసిద్ధిపి పిహెచ్సిలో విలీనం చేయడానికి ఇటీవల ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, కలెక్టర్కి స్పందన లో వినతిపత్రం అందజేశామన్నారు.దీనిపై స్పందించిన కలెక్టర్, అనకాపల్లి జిల్లా వైద్యాధికారి ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందన్నారు. దీనిపై స్పందించిన జిల్లా వైద్యాధికారి గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గ్రామాన్ని పెనుగొల్లు పిహెచ్సి పరిధిలోనే ఉంచేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యా కమిటీ ఛైర్మన్ బండి నాగేష్, కలిగట్ల రాజా, బంగారి రాము, అల్లు శివరాజన్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ ఆవరణలో శ్రమదానం

ప్రజాశక్తి -ఎస్.రాయవరం:మండలంలో ధర్మవరం అగ్రహారం ఉన్నత పాఠశాలలో గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అప్పలరాజు ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారులతో కలిసి అధికంగా పెరిగిన తుప్పలను తొల గించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎప్పట ికప్పుడు మన చుట్టుపక్కల ప్రదేశా లను శుభ్ర పరుచుకుంటే మన ఊరు బాగుటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ సుంకర సూరిబాబు, 1వ వార్డు మెంబర్ నీలం రమణ, షేక్ ఆనంద్, సుంకర బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

తుప్పలు తొలగిస్తున్న సిపిఎం నేతలు

సమస్యల నడుమ ప్రభుత్వ ఆసుపత్రి

ప్రజాశక్తి-మాడుగుల:అన్ని వున్నా అల్లుడు నోట్లో శని అన్నట్టు మారింది మాడుగులలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి) పరిస్థితి. పూర్తి స్థాయి వైద్యులు లేక కొద్ది కాలం కిందట ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు అంతంత మాత్రంగా వుండగా,ప్రస్తుతం పూర్తి స్థాయి వైద్యుల నియామకం జరిగింది. కానీ సదుపాయాలు నామ మాత్రంగా ఉండడంతో పూర్తి స్థాయి వైద్య సదుపాయాలు అంద లేదు.ప్రధానంగా ఆసుపత్రి నర్సింగ్ విభాగం పట్ల అనేక ఆరోపణలు వస్తున్నాయి. వైద్యుల సూచనల మేరకు పని చేయకుండా, నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మొక్కుబడిగా విధులు నిర్వహిస్తూ, రోగులకు కనీస మర్యాద ఇవ్వకుండా ప్రవర్తిస్తున్నారు. రోజు రోజుకీ రోగుల సంఖ్య పెరుగుతున్నా సేవలు మాత్రం అంతంతగానే వున్నాయి. ఇక విద్యుత్ లేని సమయంలో రోగులు అంధకారంలో మగ్గ వలసిందే. జనరేటర్ వున్నా గంటకు 10 లీటర్ల పెట్రోల్ అవసరం కావడంతో, అడపా దడపా మాత్రం జనరేటర్ ఉపయోగిస్తున్నారు. కొవ్వొత్తులు కూడా లేవు. రాత్రి సమయంలో కరెంట్ పోతే సెల్ ఫోన్ టార్చ్ లైట్లతో రోగులు భోజనం చేయవలసి వస్తుంది. ఇక టాయిలెట్ల పరిస్థితి చెప్పనక్కర లేదు. ఇటీవల రోగుల సంఖ్య పెరగడంతో ఒకే మంచంపై ఇద్దరు రోగులు పడుకోవలసిన దుస్థితి ఏర్పడింది. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు, ఇతర శస్త్ర చికిత్సలు లేకుండా పోయాయి. ఎక్స్ రే సదుపాయం లేదు. డెంటిస్ట్ వున్నా పరికరాలు లేవు. ఇక కొన్ని సంవత్సరాల కిందట కంటి పరీక్షలు యూనిట్ కే.కోటపాడు తరలి పోయింది. కనీస కంటి పరీక్షలు ఇక్కడ లేకుండా పోయాయి.వైద్య విధాన పరిషత్ పరిధిలో ఆసుపత్రి చేరినా ఉపయోగం లేకుండా పోయింది. నూతనంగా నిర్మిస్తున్న అదనపు భవనం నిర్మాణం నత్త నడకన సాగుతుంది. ఆసుపత్రి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ చంద్ర శేఖర్ వివరణ కోరగా సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయని తెలిపారు.

అంధకారంలో రోగులు

పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

ఘనంగా బాబూరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -యస్.రాయవరం: పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు జన్మదిన వేడుకలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగాయి గురువారం ఉదయం కోరుప్రోలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి ఎమ్మెల్యే బాబురావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మాట్లాడుతున్న ఎడి

మాడుగులలో 'విజ్ఞాన బడి'

ప్రజాశక్తి-మాడుగుల:మండల కేంద్రంలో గురువారం విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు అవుతున్న లింగ నిర్ధారణ పరీక్షలు, సంపూర్ణ మిశ్రమ దాణా, 1962 అంబులెన్స్ సేవలు, సబ్సిడీ పై పశు గ్రాస విత్తనాలు పంపిణీ, టీకాల కార్యక్రమం తదితర విషయాలు పట్ల రైతులకు అవగాహన కల్పించారు. దూడ పెయ్యలలో మరణాల నిర్మూలన, పాల ఉత్పత్తి పెరగడానికి, ఏడాదికి ఒక పెయ్య జన్మించడానికి, చూడి పశువుల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర విషయాలు పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ సౌజన్య సిబ్బంది పాల్గొన్నారు.

అభినందిస్తున్న అధ్యాపకులు

జూనియర్ కాలేజీ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కోటవురట్ల:ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న చౌడవాడ గ్రామానికి చెందిన చల్లపు జగదీష్‌కు అమరావతిలో గల వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో (విఐటి)లో ఉచిత ఇంజనీరింగ్ సీటుకు అర్హత సాధించాడు. జగదీష్‌కు కళాశాల ప్రిన్సిపాల్ కొండబాబు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, 2022-23లో జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బాలుర విభాగం నుంచి ఎంపీసీ ప్రథమ స్థానం సంపాదించడంతో ఈ అరుదైన అవకాశం లభించినట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి- అరకులోయ:మండలంలోని పద్మపురం పంచాయతీ ఎండపల్లివలసలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ గిరిజన యువకుడు మృతి చెందాడు.అరకులోయ నుంచి ద్విచక్ర వాహనంపై ఎండపల్లి వలస వెళ్తున్న అరకులోయ మండలం పాంని రంగని గ్రామానికి చెందిన ఎల్‌బి అభిషేక్ (21) డివైడర్ను ఢీకొట్టాడు.దీంతో, తీవ్రంగా గాయాలు అయ్యాయి.స్థానికులు హటాహుటిన అరకులోయ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు అభిషేక్ తండ్రి ఎండపల్లి వలస టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిత్రిగడ్డ, నీళ్లబందలో..

ప్రత్యామ్నాయ స్కూల్ ఏర్పాటుపై కృతజ్ఞతలు

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ కొండ శిఖర గ్రామాలైన నీళ్లబంద, పిత్రిగడ్డలో ప్రత్యామ్నాయ స్కూల్ ఏర్పాటు చేయడం పట్ల గిరిజనులు జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో 15 కుటుంబాల వారు ఎస్టీ కొందు, ఆదివాసి గిరిజనులు జీవనం సాగిస్తున్నారన్నారు. వీరికి ఐదు సంవత్సరాల నుండి పది సంవత్సరాలు మధ్యలో 23 మంది పిల్లలు ఉన్నారన్నారు. చదువు కోవాలంటే ఎనిమిది కిలోమీటర్లు ఎత్తైన కొండ శిఖరం నుండి వైబి.పట్నం ఎలిమెంట్ స్కూల్‌కి రావాల్సి ఉండేదని, పిల్లలు కొండల మధ్య నడుచుకుంటూ రాలేక ఇబ్బందులు పడేవారన్నారు. ఈ విషయమై ఎన్నో సార్లు ఆందోళనలు చేయడం జరిగిందన్నారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ పాఠశాలలను ఏర్పాటు చేస్తూ ఈ నెల రెండో తేదీన ఉత్తర్వులు విడుదల చేశారన్నారు. స్కూలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్, మండల సిఆర్పికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల వచ్చేందుకు పోరాటం చేసిన సిపిఎం నాయకులకు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొర్ర సుబ్బారావు, కొర్ర కొండబాబు, చిన్న, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు తెలుపుతున్న గోవిందరావు, గిరిజనులు

నామినేషన్ల దాఖలు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో సిహెచ్. నాగాపురం, గాదంపాలెం పంచాయతీల్లో రెండు వార్డు సభ్యులకు గాను గురువారం సాయంత్రంకు ఐదు నామినేషన్లు వేశారని రిటర్నింగ్ అధికారి తెలిపారు. నాగపురంలో వైసిపి బలపరిచిన అభ్యర్థులు మాత్రమే నామినేషన్ వేశారు. ఆ గ్రామం నుంచి టిడిపి మద్దతుదారులు ఎవరూ నామినేషన్ వేయలేదు. గాదంపాలెంలో టిడిపి మద్దతు ఒకటి, వైసీపీ మద్దతు రెండు నామినేషన్లు వేశారు.

నక్కపల్లి:మండలంలో పంచాయతీ ఉప ఎన్నికలకు సంబంధించి రెండు గ్రామాల్లో వార్డు మెంబర్లకు గురువారం 6 నామినేషన్‌లు దాఖలైనట్లు ఆర్వో డి.సత్యనారాయణ, ఏవో సీతారామరాజు వెల్లడించారు. చినదొడ్డిగల్లు 1వ వార్డుకు సంబంధించి 5 నామినేషన్లు, రేబాక 3వ వార్డుకు సంబంధించి 1 నామినేషన్ దాఖలైనట్లు తెలిపారు.

కిట్లను అందజేస్తున్న నాయకులు

విత్తనాల కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని శరభవరం గ్రామంలో ఎంపిటిసి డి.రాజుబాబు, మాజీ ఎంపిటిసి పంచాడ అప్పలనాయుడు, సర్పంచ్ డి.రాజులమ్మ ఆధ్వర్యంలో గురువారం ప్రధాన మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన పథకం సహకారంతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన 23 మంది రైతులకు విత్తనాల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ దేవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'బ్రహ్మాస్త్రం' తయారీపై అవగాహన

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని ముంగర్లపాలెం గ్రామంలో గురువారం సంఘ సభ్యులు, రైతులతో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ద్వారా బ్రహ్మాస్త్రం తయారిపై అవగాహన కల్పించారు. 15 లీటర్ల ఆవు మూత్రం తీసుకొని ఐదు రకాల ఆకులను(వేపాకులు మూడు కేజీలు, రెండు కేజీలు చొప్పున ఆముదం ఉమ్మెత్త బొప్పాయి సీతాఫలం ముద్దగా చేయాలన్నారు. దాన్ని నాలుగు పొంగులు వచ్చే వరకు మరగబెట్టాలన్నారు.. 48 గంటల తర్వాత 200 లీటర్ల నీరులో 2.5 లీటర్ల నుండి మూడు లీటర్ల వరకు కషాయం వేసి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సత్యనారాయణ, గ్రామ ఐసిఆర్ పి.బుచ్చమ్మ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

హాట్ బాక్సుల పంపిణీ

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని చందనాడ గ్రామంలో విశాఖ డెయిరీ వేతన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ నేత పుణ్యమంతుల రమణ 3 వ వర్ధంతి వేడుకలను ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాల సొసైటీ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమణ సేవలను కొనియాడారు. అనంతరం పాడి రైతులకు హాట్ బాక్సులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు తళ్ళ కుమారి, వేతన కార్యదర్శి పుణ్యమంతుల బాబ్జి, సత్తిబాబు, తళ్ళ అప్పలస్వామి, పెదకాపు, బిపిఎం నారాయణరావు, అప్పలరాజు, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వార్డు ఎన్నికపై ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి-గొలుగొండ:గతంలో ఉన్న వార్డులోని ఇతర వార్డులో ఉన్న ఓటర్లను కలిపారని, గతంలో ఉన్న వార్డు ఓటర్లకు మాత్రమే అవకాశం కల్పించాలని సిహెచ్.నాగాపురం గ్రామానికి చెందిన వారు నర్సీపట్నం ఆర్డీవో జయరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిహెచ్.నాగాపురం గ్రామంలో 10 వార్డులు ఉన్నాయని, దానిలో 7వ ఆర్డు మెంబర్ జుర్రా లోవరాజు రాజీనామా చేయడంతో ఎన్నికలు నిర్వహించుకుటకు నిర్ణయించారని, ఆ ఓటరు లిస్టు సరైంది కాదన్నారు. గతంలో 7వ వార్డులో ఉన్న ఓటర్లను తొలగించి గతంలో 8వ వార్డులో ఉన్న సుమారు 60 మంది ఓటర్లను తీసుకువచ్చి 7వ వార్డులో చేర్చారన్నారు. గతంలో 8వ వార్డులో ఓటు వేసిన ఓటర్లు ఇప్పుడు 7వ వార్డులో ఓటును వినియోగించుకుంటారన్నారు. 7వ వార్డులో వారికి వినియోగించిన ఓటర్లను మాత్రమే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య, మాజీ సర్పంచ్ దేముడు, పాడి మణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు